సూర్య
17వ వసంతంలోకి
రంగారెడ్డి-వికారాబాద్-మేడ్చల్
ఆదివారం 10 డిసెంబర్ 2023
పేజీలు : 11

# రేవంత్‌రెడ్డి అనే నేను...



అసెంబ్లీలో ఎమ్మెల్యేగా ప్రమాణస్వీకారం చేస్తున్న ఎనుముల రేవంత్‌రెడ్డి

కొడంగల్ రూరల్, మేజర్ న్యూస్, (డిసెంబరు 9):

అసెంబ్లీ సమావేశాలు శనివారం నుంచి ప్రాంభమయ్యాయి. కొడంగల్ నియోజకవర్గ ఎమ్మెల్యేగా గెలుపొందిన ఎ.రేవంత్‌రెడ్డి అసెంబ్లీలో శనివారం 'ఎనుముల రేవంత్‌రెడ్డి అనే నేను' అంటూ ప్రమాణస్వీకారం చేశారు. రేవంత్‌రెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రి కావడంతో ఈ ప్రాంతం మరింత అభివృద్ధి జరుగుతుందని కొడంగల్ నియోజకవర్గ ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

ఇటీవల జరిగిన తెలంగాణ సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా రంగారెడ్డి జిల్లాలోని ఆరు నియోజకవర్గాలలో నూతనంగా ఎన్నికైన శాసనసభ్యులను శనివారం నాడు అసెంబ్లీ ప్రొటెం స్పీకర్... ఎంఐఎం సీనియర్ ఎమ్మెల్యే అక్బర్ ప్రమాణ స్వీకారం చేయిస్తున్న దృశ్యాలు. – మేజర్‌న్యూస్, రంగారెడ్డి జిల్లా ప్రతినిధి.



సబితా ఇంద్రారెడ్డి
మహేశ్వరం



టి.ప్రకాశ్‌గౌడ్
రాజేంద్రనగర్



కాలె యాదయ్య
చేవెళ్ల



మల్‌రెడ్డి రంగారెడ్డి
ఇబ్రహీంపట్నం



కసిరెడ్డి నారాయణరెడ్డి
కల్వకుర్తి



కె.శంకరయ్య
షాద్‌నగర్

### రాజీవ్ ఆరోగ్యశ్రీ, మహాలక్ష్మి పథకాలను...

## ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి



రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 09) : రాజీవ్ ఆరోగ్యశ్రీ, మహాలక్ష్మి పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ భారతి హోలీకేరీ ప్రజలను కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితి పెంపు, మహిళలకు ఉచిత ప్రయాణ వసతి కల్పిస్తూ అందుబాటులోకి తెచ్చిన మహాలక్ష్మి పథకాలను జిల్లా స్థాయిలో కలెక్టర్ భారతి హోలీకేరీ శనివారం లాంఛనంగా ప్రారంభించారు.

జిల్లాలోని కొండాపూర్ ఏరియా ఆసుపత్రిలో ముందుగా రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితి పెంపు పథకాన్ని ప్రారంభించిన అనంతరం మహాలక్ష్మి పథకానికి శ్రీకారం చుట్టారు.

**రంగారెడ్డి జిల్లా కలెక్టర్ భారతి హెూలీకేరీ**

మహిళలకు ఉచిత ప్రయాణ వసతి కల్పిస్తూ ఏర్పాటు చేసిన ఆర్టీసీ బస్సును కలెక్టర్ భారతి హోలీకేరీ ప్రారంభించారు. మహిళలు, బాలికలు, విద్యార్థినులు, మహిళలతో కలిసి కొండాపూర్ ఏరియా ఆసుపత్రి నుండి కొంత దూరం బస్సులో ప్రయాణం చేశారు. బస్సులోని మహిళలకు ఎలాంటి చార్జీలు లేకుండా జీరో ఫేర్ తో కూడిన మహాలక్ష్మి టికెట్ లను కలెక్టర్ స్వయంగా అంద జేశారు. ఈ సందర్భంగా ఉత్సాహభరిత వాతావరణం నెల కొంది. ఉచిత రవాణా వసతిని అందుబాటులోకి తేవడం పట్ల మహిళలు హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు. మిగతా 2లో



## ప్రజలు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకునేలా

▶▶ జిల్లాలోని ప్రభుత్వ యంత్రాంగం పకడ్బందీగా పని చేయాలి ▶▶ జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి ▶▶ వికారాబాద్‌లో మహాలక్ష్మీ,చేయూత పథకాలను ప్రారంభించిన కలెక్టర్ ▶▶ మహిళలతో కలిసి ఆర్టీసీ బస్సులో ప్రయాణించిన కలెక్టర్, అదనపు కలెక్టర్






వికారాబాద్,మేజర్‌న్యూస్(డిసెంబర్09):ప్రజలు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకునేలా జిల్లాలోని ప్రభుత్వ యంత్రాంగం పకడ్బందీగా పని చేయాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి అధికారులకు సూచించారు. శనివారం వికారాబాద్ ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీలలో మహాలక్ష్మి (మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం), చేయూత (రాజీవ్ ఆరోగ్యశ్రీ ) రెండు పథకాలను ఆయన వైద్య ఆరోగ్య, రవాణా శాఖ అధికారులతో కలిసి జ్యోతి ప్రజ్వలన గావించి ప్రారం భించారు. ఈ సందర్భంగా రాజీవ్ ఆరోగ్యశ్రీ, మహాలక్ష్మి (ఉచిత టికెట్) పథకాల గోడ ప్రతులను అధికారులతో కలిసి ఆవిష్కరిం చారు.కార్యక్రమం అనంతరం అధికారులు, పాత్రికే యులు, ప్రయాణికులతో పాటు జిల్లా కలెక్టర్ , అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ లు వికారాబాద్ మునిసిపల్ పరిధిలోని కొత్తగడి వరకు బస్సులో ప్రయాణం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ స్థానిక మహిళలు, విద్యార్థినిలు, ట్రాన్స్ జెండర్లకు వయసుతో సంబంధం లేకుండా రాష్ట్ర పరిధిలో ఎక్కడికైనా ఉచిత ప్రయాణం చేసేందుకు అవకాశం ప్రభుత్వం కల్పించిందన్నారు. పల్లె వెలుగు, ఎక్స్‌ప్రెస్, పట్టణ ప్రాంతాల్లో ఆర్డినరీ మెట్రో ఎక్స్‌ప్రెస్ సర్వీసుల్లో కూడా ఉచితంగా ప్రయాణం చేయవచ్చని తెలిపారు. మిగతా 3లో

# కాంగ్రెస్‌కు అధికారమిచ్చి...
# తెలంగాణ ప్రజలు సోనియా రుణం తీర్చుకున్నారు

**-అమరుల ఆత్మబలిదానాలు, సబ్బండవర్గాల కష్టాలను గుర్తించి 2009 డిసెంబర్ 9 ప్రత్యేక రాష్ట్రమిచ్చిన కాంగ్రెస్ -తెలంగాణ సెంటిమెంట్‌తో అధికారం చేపట్టినోళ్లు పదెండ్లుగా అన్నివర్గాలను వేదనకు గురిచేశారు -నియంత పాలన ముగిసి నేడు తెలంగాణలో ప్రజా పాలన ఆరంభమైంది -మాడ్గులలో సోనియాగాంధీ జన్మదిన వేడుకల్లో ఏఎంసీ మాజీ చైర్మన్ భట్టు కిషన్ రెడ్డి, జెడ్పీటీసీ ప్రభాకర్ రెడ్డి**





మాడ్గుల, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 09) : తెలంగాణ రాష్ట్ర సాధనకై ఆత్మబలిదానాలు గావించిన అమరుల త్యాగాలను, సబ్బండవర్గాల కష్టాలను గుర్తించిన యూపిఏ చైర్మన్ సోనియాగాంధి 2009 డిసెంబర్ 9న ప్రత్యేక రాష్ట్రాన్ని ప్రకటిస్తే తెలంగాణ సెంటిమెంట్ తో అధికారం చేపట్టినోళ్ళు మాత్రం అన్ని వర్గాల ప్రజలను వేదనకు గురిచేశారని మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు, ఏఎమ్ సి మాజీ చైర్మన్ భట్టు కిషన్ రెడ్డి, మాడ్గుల జడ్.పి.టి.సి, రంగారెడ్డి జిల్లా పరిషత్ వ్యవసాయశాఖ స్టాండింగ్ కమిటి సభ్యులు గౌరవరం ప్రభాకర్ రెడ్డిలు ఆరోపించారు. మాడ్గుల మండల కేంద్రంలో శనివారం జాతీయ



కాంగ్రెస్ నాయకురాలు సోనియాగాంధి 77వ జన్మదిన వేడుకలను కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల కాంగ్రెస్ అధ్యక్షులు భట్టు కిషన్ రెడ్డి, జెడ్పీటీసీ ప్రభాకర్ రెడ్డి, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా కాంగ్రెస్ కమిటి కార్యదర్శి, ఆర్కపల్లి సర్పంచ్ ఏర్పుల జంగయ్య, మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ సిరుసవాడ శ్రీనివాస్ ప్రజాపతి,యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు గాదెమోని దళపతిగౌడ్, మాడ్గుల మాజీ సర్పంచ్ సూధిని సునితాకొండల్ రెడ్డి, ఉపసర్పంచ్ అన్నెపాక ( మిద్దె) రాములు, ఇర్విన్ వార్డు సభ్యులు గాదెమోని మల్లేష్ గౌడ్, కాంగ్రెస్ ఎస్టి సెల్ మండల అధ్యక్షులు నేనావత్ హరిలాల్ నాయక్, మైనార్టీ సెల్ అధ్యక్షులు సయ్యద్ మీర్, వివిధ గ్రామాల కాంగ్రెస్ , యువజన కాంగ్రెస్ నాయకులు, పలువురు ప్రజాప్రతినిధులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సోనియాగాంధి చిత్రపటానికి క్షీరాభిషేకం చేసి జన్మదిన కేక్ కట్ చేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ప్రకటన కై సోనియాగాంధి చేసిన కృషిని వివరించి కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాల కాంగ్రెస్ , యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## రాజీవ్ ఆరోగ్యశ్రీ, మహాలక్ష్మి పథకాలను...ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

**మొదటిపేజీ తరువాయి...** ప్రతిష్టాత్మక పథకాలను ప్రారంభించిన సందర్భంగా జిల్లా కలెక్టర్ భారతి హోలీకేరీ మాట్లాడుతూ, మనిషిగా పుట్టడం చాలా గొప్పదని, మానవ సంపద అన్ని సంపదలలో గొప్పదని చెబుతారని అన్నారు. గౌరవ ముఖ్య మంత్రి వర్యులు ఒక గొప్ప సదుద్దేశంతో ఈ పథకాన్ని ప్రవేశపెట్టడం జరిగిందని తెలిపారు.ప్రభుత్వంచే రెండు కొత్త పథకాలను ప్రజల కోసం ప్రారంభించడం సంతోషకరమని అన్నారు. మహిళల సాధికారత కు తొలి అడుగుగా మహాలక్ష్మి పథకం ప్రారంభించినట్లు అన్నారు. చేయూత పథకం క్రింద రాజీవ్ ఆరోగ్యశ్రీ గరిష్ట పరిమితిని 5 లక్షల నుంచి 10 లక్షల రూపాయలకు పెంచడం జరిగిందని అన్నారు.రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం క్రింద 1672 రకాల రోగాలకు ఎంపానల్మెంట్ ఉన్న ఆస్పత్రులలో చికిత్స అందించడం జరుగుతుందని, ఈ రోజు నుండి రూ. 10 లక్షల వరకు నగదు రహిత చికిత్స ప్రజలకు అందుబాటులోకి వస్తుందని కలెక్టర్ తెలిపారు. ఇందులో 1383 సర్జరీలు, 289 మెడికల్ రుగ్మతలు ఉన్నాయన్నారు. ఆరోగ్యశ్రీ పథకం దేశంలో హెల్త్ ఇన్సూరెన్స్ కు ఆదర్శంగా నిలిచిందన్నారు. ఈ పథకంతో పేద ప్రజలకు లబ్ది తోపాటు, ప్రభుత్వ ఆసుపత్రులు బలోపేతం అవుతాయని అన్నారు. వైద్యులు సిబ్బందికి ప్రోత్సాహకాలు అందుతాయని, ఆరోగ్య సేవలు మెరుగవుతాయని అన్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీతో సదుపాయాలు, ఆసుపత్రుల ఆధునికీకరణ కు అవకాశం కలుగుతుందని కలెక్టర్ తెలిపారు.

రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం పరిమితిని ప్రభుత్వం రూ.5 లక్షల నుండి రూ. 10 లక్షలకు పెంచిందని, ప్రతి నిరుపేద కుటుంబానికి సాలీనా పది లక్షల రూపాయల వరకు విలువ చేసే వైద్య సేవలను ఈ పథకం ద్వారా ఉచితంగా అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆరోగ్యశ్రీ పథకంకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. అలాగే, మహాలక్ష్మి పథకం ద్వారా ఆర్టీసి పల్లె వెలుగు, ఎక్స్ ప్రెస్, సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్ ప్రెస్ బస్సులలో మహిళలకు ఉచిత ప్రయాణ సదుపాయం అందుబాటులోకి వచ్చిందని అన్నారు. వయసుతో నిమిత్తం లేకుండా మహిళలు, బాలికలు, యువతులు తెలంగాణ వ్యాప్తంగా ఉచితంగా ప్రయాణం చేయవచ్చని, ట్రాన్స్ జెండర్లకు కూడా ఉచిత రవాణా వసతి వర్తిస్తుందని తెలిపారు. ఆధార్, డ్రైవింగ్ లైసెన్స్, ఎలెక్షన్ ఐ.డీ వంటి ఏదైనా గుర్తింపు కార్డును చూపించి ఉచిత ప్రయాణ సదుపాయాన్ని పొందవచ్చని అన్నారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వెంకటేశ్వరరావు, డిప్యూటీ డిఎంఅండ్ హెచ్‌ఓ డాక్టర్ సృజన, డాక్టర్ రాజు, ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్ డాక్టర్ నరేష్, డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ ప్రవీణ్ రావు, డిప్యూటీ రిజీనల్ మేనేజర్ ఆర్.కవిత, స్థానిక కార్పొరేటర్ జగదీశ్వర్ గౌడ్, ఆసుపత్రి సిబ్బంది, ఆశా వర్కర్లు, ఆర్టీసీ అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బడంగ్ పేట్‌లోలార్డ్స్ పారశాల క్రీడోపై అవగాహన సదస్సు




బాలాపూర్ మేజర్ న్యూస్(డిసెంబర్ 09); బడంగ్ పేట్ లార్డ్స్ పాఠశాలలో ప్రీ ప్రైమరీ చదివే విద్యార్థుల కొరకు క్రీడో కార్యక్రమం పై అవగాహన సదస్సు నిర్వహించారు. బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న లార్డ్స్ హై స్కూల్ ప్రాగణంలో ప్రీ ప్రైమరీ విద్యార్థులకు క్రీడో అవగాహన సదస్సు కార్యక్రమాన్ని శనివారం ఘనంగా జరుపుకున్నారు. లార్డ్స్ సంస్థ చైర్మన్ బీరప్ప మాట్లాడుతూ... పెరుగుతున్న విద్యా ప్రమాణాలను దృష్టిలో పెట్టుకొని వాటికి అనుగుణంగా విద్యాబోధన చేస్తూ విద్యార్థులలో నైపుణ్య అభివృద్ధి చేయడమే కాక వారిని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడం కోసం లార్డ్స్ పాఠశాల ఎప్పుడు ముందు వరుసలో ఉంటుందని అన్నారు. వైస్ చైర్మన్ బైర్లు శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ... ప్రీ ప్రైమరీ విద్యార్థులు ఇప్పటినుండి ప్రయోగశాలలో విద్య నేర్చుకుంటే భవిష్యత్తులో మంచి ప్రావీణ్యం గల పౌరులుగా తయారవుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో డీన్ సతీష్ కుమార్ ప్రిన్సిపల్ రామిడి సంతోష్ భానూరి శ్రీనివాసరెడ్డి ఇన్చార్జి రేఖా సాగర్ క్రీడో ప్రతినిధులు విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




## తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియమ్మ

**డీసీసీ చీఫ్ చల్లా నర్సింహ్మారెడ్డి**



రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 09) : తెలంగాణ ప్రజల అరవై ఏళ్ల ఆకాక్షను నెరవేర్చి తెలంగాణను ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పాటు చేసిన సోనియాగాంధీ రుణం తెలంగాణ ప్రజలు తీర్చుకున్నారని, దొరల గడీలను బద్దలు కొట్టి ఇందిరమ్మ ప్రజాపాలనను తెచ్చుకొని తెలంగాణ ఇచ్చిన సోనియమ్మ రుణం తెలంగాణ ప్రజలు తీర్చుకున్నారని రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు చల్ల నరసింహారెడ్డి అన్నారు. శనివారం నాడు సోనియాగాంధీ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని చల్లా ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద వేడుకలను ఘనంగా నిర్వహించారు. నాయకులు, కార్యకర్తలతో కలిసి సోనియాగాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన అనంతరం కేక్ కట్ చేసిన చల్ల నరసింహారెడ్డి సోనియా గాంధీ త్యాగాల గురించి, గాంధీ కుటుంబ దేశంకోసం చేసిన ప్రాణ త్యాగాల కోసం గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షులు వెంకటేష్ గౌడ్, కార్పొరేటర్లు కవిత బాల్ రెడ్డి, సిద్దాల శ్రీశైలం, ఎడ్ల మల్లేష్ ముదిరాజ్, కార్పొరేషన్ అధ్యక్షులు, కాంటెస్టెడ్ కార్పొరేటర్లు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మహిళా నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## బీజేఎంసీలో వీధిదీపాల సమస్యను పరిష్కరించాలి

**ఏసీఎఫ్ ఉపాధ్యక్షులు పి.వినయ్‌రెడ్డి**



గండిపేట్, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 09) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని 13వ వార్డులో చాలా ప్రదేశాల్లో చాలా నెలల నుంచి వీధిదీపాలు పని చేయకపోవడంతో కాలనీవాసులు రాత్రి సమయంలో చాలా ఇబ్బందులు పడుతున్నారని ఏసీఎఫ్ ఉపాధ్యక్షులు పి.వినయ్‌రెడ్డి అన్నారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ.. వీధిదీపాలు వెలగని చీకటిగా ఉండే ప్రాంతాల్లో కొంత మంది ఆకతాయిలు బహిరంగంగా మద్యపానం చేస్తున్నారు. కాలనీలలోని స్త్రీలు, పిల్లలు చీకటిగా ఉండే ఇలాంటి రోడ్లలో వెళ్లడానికి భయపడుతున్నారు. కొత్తదీపాల ఏర్పాటు కోసం బీజేఎంసీ అధికారులను ఎన్నిసార్లు అడిగినా, స్టాకు లేదని, వచ్చాక దీపాలు మారుస్తామని అంటున్నారన్నారు. ఎన్నికలు పూర్తి అయ్యాయి కావున నాయకులు, అధికారులు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి, పెండింగ్‌లో పనులను వేగంగా పూర్తి చేయడానికి కృషి చేయాలని ఆయన కోరారు.

## ఉరివేసుకొని వ్యక్తి మృతి



జల్ పల్లి, మేజర్ న్యూస్ (డిసెంబర్09):భార్య పుట్టింటికి వెళ్లిపోవడంతో మనస్థాపానికి గురై ఉరి వేసుకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన పహాడి షరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది.ఇన్స్పెక్టర్ కె సతీష్ తెలిపిన వివరాల ప్రకారం.జల్ పల్లి మున్సిపల్ కార్యాలయంలో వాటర్ లైన్మెన్ గా పనిచేస్తున్న జల్ పల్లి గ్రామానికి చెందిన జి.సుధాకర్(48) గత కొన్ని రోజులుగా అతని భార్య జి అనురాధ తో గొడవలు జరగడంతో అతని భార్య పిల్లలు మూడు రోజుల క్రితం పుట్టింటికి వెళ్లిపోయారు.దీని కారణంగా అతను మున్సిపల్ కార్యాలయనికి వెళ్లకుండా ఇంట్లోనే ఉన్నాడు. భార్య పిల్లలకి ఫోన్ చేయగా ఎంతకీ తిరిగి రాకపోవడంతో మనస్థాపానికి గురై చీరతో ఫ్యాన్ కు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. స్థానికుల ద్వారా విషయం తెలుసుకున్న పహాడీ షరీఫ్ పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియాకు తరలించి,కేసు నమోదు చేసుకోని దర్యాప్తు చేపట్టారు.

### ప్రజలు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకునేలా

# జిల్లాలోని ప్రభుత్వ యంత్రాంగం పకడ్బందీగా పని చేయాలి


మహిళలతో కలిసి ఆర్టీసీ బస్సులో ప్రయాణిస్తున్న కలెక్టర్ నారాయణ రెడ్డి.

మొదటి పేజి తరువాయి

మహిళలకు పెద్దపీట వేసి మహిళా సాధికారతకు ఈ పథకం ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు.పేదలందరికీ ఉచిత కార్పోరేట్ వైద్యం అందించేందుకు చేయుత పథకం ద్వారా రాజీవ్ ఆరోగ్యశ్రీ కింద 10 లక్షల రూపాయల సంవత్సరానికి వైద్య ఆరోగ్య సహాయం ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. ఆరోగ్య తెలంగాణ దిశగా అన్ని రాజీవ్ ఆరోగ్యశ్రీ ఎంపానల్డ్ ఆసుపత్రిలో తక్షణమే అమలు చేయడం జరుగుతుందని కలెక్టర్ వివరించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేయుట పథకాన్ని అమలు చేసేందుకు పటిష్ట చర్యలు ప్రభుత్వం తీసుకుంటున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మేమున్నాము అనే భరోసా ద్వారా ఆరోగ్యశ్రీ కింద 1672 రోగాలకు వైద్య సహాయం అందజేస్తున్న దృష్ట్యా, ప్రజల్లో ఈ పథకంపై పూర్తి అవగాహన కల్పించాలన్నారు. ప్రజలు తమ ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు ఆస్తులను అమ్ముకోకుండా బాధ్యత తీసుకోవలసిన అవసరం మన అందరిపై ఉందని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి పల్వన్ కుమార్, డిసిహెచ్ఎస్ ప్రదీప్ కుమార్, సిడిఆర్ఎంఓ సుధాకర్ షిండే, జిసిహెచ్ సూపరింటెండెంట్ రామచంద్రయ్య, రాజీవ్ ఆరోగ్యశ్రీ ఇన్చార్జి వీరేశం, ఆర్టీసీ డిప్యూటీ రీజినల్ మేనేజర్ రాజు, డిపో మేనేజర్ బాక్సి నాయక్, తాసిల్దార్ లక్ష్మీనారాయణ , మున్సిపల్ కమిషనర్ జాకీర్ అహ్మద్ , వైద్య కళాశాల ప్రిన్సిపల్ నాగమణి, మహిళా సంఘం నాయకురాలు రత్నమ్మ లతో పాటు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

**★ఏర్పాట్లు చేయడంలో వైద్య,ఆరోగ్య శాఖ అధికారులు విఫలం.....**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మహాలక్ష్మీ పథకం,రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకాల ప్రారంభ కార్యక్రమం శనివారం వికారాబాద్ ఏరియా ఆసుపత్రిలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఏర్పాట్లు చేయడంలో వైద్య,ఆరోగ్య శాఖ అధికారులు విఫలమయ్యారు.కార్యక్రమం ప్రారంభం మొదట మధ్యాహ్నం 1:00 గంటలకు నిర్వహించాల్సి ఉండగా ఏర్పాట్లు చేయడంలో వైద్య ఆరోగ్య శాఖ అధికారులు నిర్లక్ష్యం చేయడంతో సమయాన్ని మధ్యాహ్నం 1:30 గంటలకు మార్చారు.ప్రారంభ కార్యక్రమానికి కలెక్టర్ వచ్చిన ఏర్పాట్లు పూర్తి చేయలేదు.ముఖ్య అతిథులు ఆశీనులయ్యే స్టేజి పైన టి పాయ్ లేకపోవడంతో ఆసుపత్రిలోని రోగులకు వినియోగించే బెడ్ తీసుకువచ్చి పెట్టాడం గమనార్హం.

## అవుశాపూర్‌లో సోనియాగాంధీ జన్మదిన వేడుకలు

### కవాడి వామన్‌రెడ్డి ఆధ్వర్యంలో

### సోనియా చిత్రపటానికి పాలాభిషేకం, కేక్‌కత్తిరింపు



ఘట్‌కేసర్, మేజర్‌న్యూస్(డిసెంబర్, 09): మండలంలోని అవుశాపూర్ గ్రామంలో సోనియా గాంధీ జన్మదిన వేడుకలు గ్రామ కాంగ్రెస్ నాయకులు కవాడి వామన్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల సమీపంలో గల బస్టాండ్ వద్ద నిర్వహించిన ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ సీనియర్ నాయకులు కవాడి మాధవరెడ్డి, కంచర్ల వెంకట్‌రెడ్డి, మేడబోయిన జంగయ్య ముదిరాజ్ తదితరులు హాజరు కాగా సోనియా గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేసి, కేక్‌కట్ చేశారు. ప్రజలు రాష్ట్రంలో కాంగ్రెస్‌కు పట్టం కట్టి తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీ రుణం తీర్చుకున్నారని కవాడి వామన్‌రెడ్డి ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి రమేష్, నాయకులు కందకట్ల సందీప్‌రెడ్డి, కొట్టి అమరేందర్‌రెడ్డి, డొంకెని శంకర్‌గౌడ్, కాసుల నరేష్‌గౌడ్, పడిగం నరేష్, అందాల నరేందర్, షానూర్ బాబా, అక్బర్, నోముల సందీప్, సాయిగౌడ్, గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జి.కె.కృష్ణ, ఉపాధ్యక్షులు ప్రవీణ్, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో నేడే కార్తీక దిపోత్సవం

### ★ అన్ని ఏర్పాట్లు చేసిన పూజారులు



తాండూరు మేజర్ న్యూస్ (డిసెంబర్ 09): తాండూరు పట్టణ సమీపంలోని అంతారం గ్రామం దగ్గర చంద్రగిరిలో వెలసి ఉన్న శ్రీదేవి-భూదేవి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో నేడు ఆదివారం నాడు కార్తీక దిపోత్సవ కార్యక్రమం జరగనుంది. సాయంత్రం 5:30కు శ్రీవారికి మహా మంగలహారతి ఇవ్వనున్నట్లు ఆలయ అర్చకులు, ధర్మకర్తయిన పురందర చార్ శుక్రవార్ తెలిపారు.ప్రతిఏటా మాదిరిగా ఈసారి కూడా కార్తీక దీపోత్సవ కార్యక్రమంను ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రశాంత వాతావరణం లో వెలసి ఉన్న శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయానికి తాండూరు పట్టణం తోపాటు వివిధ ప్రాంతాలకు చెందిన వారు అధిక సంఖ్యలో వస్తుంటారు.భక్తుల సౌకర్యార్థం పూజారులు అన్ని ఏర్పాట్లు చేశారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంతోనే ప్రజా పాలన సాధ్యం

### – బి బ్లాక్ అధ్యక్షుడు వేముల మహేష్ గౌడ్


కేక్ కట్ చేస్తున్న దృశ్యం.

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(డిసెంబర్ 09) : కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలోనే ప్రజా పాలన సాధ్యమని కాంగ్రెస్ పార్టీ బి బ్లాక్ అధ్యక్షుడు వేముల మహేష్ గౌడ్ అన్నారు. ఘట్‌కేసర్ మండలం ఘణపూర్ గ్రామంలో స్థానిక సర్పంచ్ బద్దం గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ అదినాయకురాలు సోనియా గాంధీ జన్మదినం సందర్భంగా మహేష్ గౌడ్ పాల్గొని కేక్ కట్ చేసి కార్యకర్తలు నాయకులతో కలసి జన్మదిన వేడుకలు ఘణంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోనియా గాంధీ జన్మదినం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించడంతో పాటు ఆరోగ్య శ్రీ పథకాన్ని 10లక్షలకు పెంచిందని గుర్తు చేశారు. ఆరు గ్యారంటీలతో అన్ని వర్గాల అభివృద్ధి అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్లు నానావత్ రూప్ సింగ్ నాయక్, వేముల మమత గౌడ్, ఉపసర్పంచ్ వేముల పరమేష్ గౌడ్, మాజీ ఉపసర్పంచ్ వేముల సత్యయ గౌడ్, పార్టీ ఉపాధ్యక్షుడు వేముల లక్ష్మయ్య గౌడ్, వార్డు సభ్యులు చిలుగూరి భాస్కర్, మేడ్చల్ నియోజకవర్గం ఎస్టీ సెల్ అధ్యక్షుడు నానావత్ సురేష్ నాయక్, బి బ్లాక్ మహిళా అధ్యక్షురాలు బర్ల అనిత, గ్రామ శాఖ అధ్యక్షుడు వేముల రాజు గౌడ్, మండల మహిళ అధ్యక్షురాలు పైళ్ళ లత రెడ్డి, ఎన్ఎస్‌యుఐ జిల్లా కార్యదర్శి నానావత్ శివాజీ నాయక్, మాజీ వార్డు సభ్యులు వేముల శంకర్ గౌడ్, నాయకులు వేముల భాస్కర్ గౌడ్, పైల జంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్‌గా ప్రసాద్ కుమార్‌కు శుభాకాంక్షలు



### ★ మండల కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ కోస్గి సురేందర్

మోమిన్‌పేట్, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 09): తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీస్పీకర్‌గా నూతనంగా నియమితులై బాధ్యతలు చేపట్టబోతున్న వికారాబాద్ ఎమ్మెల్యేగా గడ్డం ప్రసాద్ కుమార్ ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా మోమిన్ పేట్ మండల కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ కోస్గి సురేందర్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గతంలో వికారాబాద్ నుండి గెలుపొంది మంత్రిగా పనిచేసిన గడ్డం ప్రసాద్ కుమార్ ను కాంగ్రెస్ పార్టీ అధిష్టానం తెలంగాణ నూతన అసెంబ్లీ స్పీకర్‌గా నియమించడం అభినందనీయమని మండల్ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ కోస్గి సురేందర్ అన్నా రు గడ్డం ప్రసాద్ కుమార్ భవిష్యత్తులో మరిన్ని ఉన్నదా పదవులు చేపట్టాలని వారు ఆకాంక్షించారు.

# పనులలో నాణ్యాత ప్రమాణాలు పాటించాలి

### – చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి



ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(డిసెంబర్ 09) : అభివృద్ధి పనులలో నాణ్యత ప్రమాణాలు పాటిస్తు, పనులు వేగవంతం చేయాలని పోచారం మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి అన్నారు. పోచారం మున్సిపాలిటీ పరిధి అన్నోజిగూడ సాయి గణేష్ నగర్ కాలనీలో దాదాపు 10లక్షల మున్సిపాలిటీ సాధారణ నిధులతో నిర్మిస్తున్న భూగర్భ డ్రైనేజీ, రాజీవ్ గృహకల్ప కాలనీలో దాదాపు 5లక్షలతో చేపడుతున్న నాల బిల్లల ఏర్పాటు పనులు శనివారం స్థానిక నాయకులతో కలసి చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ పనులలో జాప్యం జరిగితే కఠిన చర్యలు ఉంటాయని, నాణ్యత ప్రమాణాలు పాటించి నిర్మాణ పనులు చేపట్టాలని సూచించారు. న్యితం ప్రజలకు అందుబాటులో ఉంటూ మౌలిక సదుపాయాల కల్పనకు కౌన్సిల్ పెద్ద పీఠవేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు భైర ఐలయ్య, శ్రీనివాస్, లక్ష్మయ్య, బుచ్చిరెడ్డి, భరత్ కుమార్, అలీబాయి, బ్రహ్మచారీ, ఈశ్వర చారీ, జంగయ్య, నరేష్, సత్యం కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

డ్రైనేజీ పనులు పరిశీలిస్తున్న చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి.

## దివ్యాంగుల నుంచి దరఖాస్తులు ఆహ్వానం

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (డిసెంబర్ 09): రాష్ట్ర స్థాయిలో జరుగబోయే అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకుని, వివిధ రంగాలలో దివ్యాంగులకు ఉత్తమ సేవలు అందించిన దివ్యాంగుల, వ్యక్తులు, సంస్థల నుంచి ఆన్ లైన్‌లో దరఖాస్తులను (రీఛీటచ్ఛీఞ్ఝఞ్ఞ.జౌరి.ఞీ ఆహ్వానిస్తున్నట్టు ఆ శాఖ జిల్లా అధికారి క్రిష్ణా రెడ్డి తెలిపారు. అర్హులైన వారు డిసెంబర్ 10 లోపు దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు.

# సోనియా గాంధీకి తెలంగాణ రాష్ట్ర కానుక.. కాంగ్రెస్ ప్రభుత్వం

## బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్



బాలాపూర్ మేజర్ న్యూస్(డిసెంబర్ 09); తెలంగాణ ప్రజల ఆకాంక్షలు నెరవేరే విధంగా తెలంగాణ ప్రజలకు తెలంగాణ రాష్ట్రాన్ని కానుకగా ఇచ్చిన సోనియా గాంధీకి ఆమె జన్మదినాన్ని పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కాంగ్రెస్ నూతన పాలనను ఆమెకు కానుకగా ఇస్తుందని కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి, బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ చిగిరింత పారిజాత నరసింహారెడ్డి అన్నారు. బడంగ్ పేట్ ఓల్డ్ గ్రామపంచాయతీ పరిధిలో శనివారం నాడు సోనియాగాంధీ 78వ జన్మదిన వేడుకల్లో పాల్గొని కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో ఒకటి అయినా ఆర్టీసీ బస్సులలో మహిళలకు ఉచిత ప్రయాణ కార్యక్రమం (మహాలక్ష్మి) పథకం సోనియా జన్మదినోత్సవం రోజు ప్రారంభించడం ఆనందంగా ఉందని సోనియా గాంధీకి ఆ భగవంతుడు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని కోరారు. మిధాని డిపో వద్ద మహిళలకు ఉచిత బస్సు సౌకర్యాన్ని ప్రారంభించారు. మిధాని డిపో నుండి బడంగ్ పేట్ వరకు



మహిళలతో ప్రయాణం చేస్తూ మహిళాల ఆనందానికి అవధులు లేవు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు రాళ్ల గూడెం సంతోష శ్రీనివాసరెడ్డి, బండారి మనోహర్, పెద్ద బావి సుదర్శన్ రెడ్డి, నేనావత్ బాలు నాయక్, మహేశ్వరం నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బోయపల్లి రాఘవేందర్ రెడ్డి, బడంగ్ పేట్ అధ్యక్షులు బోయపల్లి గోవర్ధన్ రెడ్డి, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు సుభాన్ యాదవ్, గట్టు బాలకృష్ణ, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# మహాలక్ష్మి ఉచిత బస్ ప్రయాణంలో దివ్యాంగులను విస్మరించిన కాంగ్రెస్ ప్రభుత్వం



ఆమనగల్లు, మేజర్ న్యూస్ డిసెంబర్ 9 : కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన విధంగా దివ్యాంగులకు ఉచిత బస్ ప్రయాణం, రూ.6వేల పింఛన్ ఇస్తానని చెప్పి విస్మరించడం జరిగిందని దివ్యాంగుల సంఘం నాయకులు కొత్త మల్లికార్జున్ చెన్నకేశవులు ఆరోపించారు. శనివారం వారు స్థానిక విలేకరులతో మాట్లాడుతూ దివ్యాంగురాలికి ఉద్యోగ భద్రత అనిచెప్పి కాంట్రాక్ట్ పద్ధతిలో ఉద్యోగం ఇవ్వడం బాధాకరం, వికలాంగులు అంటేనే సామాజికంగా ఆర్థికంగా కుటుంబపరంగా వెనుకబడిన వారునీ, ముఖ్యంగా అన్ని వర్గాల వారి కంటే సమాజంలో అత్యంత వివక్షతకు గురవుతున్నారాన్నరు. దివ్యాంగులకు ఇచ్చే ఎలాంటి రాయితీ అయిన అది బిక్ష కాదు, దివ్యాంగులకు ఉన్న హక్కు.. కాంగ్రెస్ ప్రభుత్వం కొత్తగా ఏర్పడిన సందర్భంగా వికలాంగులు ఎంతో ఆశతో ఆలోచనలతో ఉన్నారనీ ప్రభుత్వము ఎలాంటి ఆలోచన లేకుండా నిష్పక్షపాత ధోరణితో మహిళలకు ఎలాగైతే ఉచిత ప్రయాణం కల్పిస్తున్నారో కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో లో పొందుపరచినట్లుగా వికలాంగులకు సైతము ఆర్టీసీ బస్సులలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కడికి వెల్లిన ఉచిత బస్ ప్రయాణాన్ని కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఎలాంటి పథకం చేపట్టిన 5 % శాతం తగ్గకుండా వికలాంగులకు బడ్జెట్ మరియు 4%ఉద్యోగ అవాకాశాలు కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమావేశంలో.కొత్త మల్లికార్జున్, చెన్న కేశవులు, శ్రీశైలం, మద్దూరి రమేష్, గిరి గౌడ్, మహేందర్ పాల్గొన్నారు.

# నాలుగున్నరకోట్ల ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన ఘనత సోనియాగాంధీ సొంతం

## - జన్మదిన వేడుకల్లో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ - షాద్‌నగర్‌లో మహాలక్ష్మీ పథకం ప్రారంభం







షాద్‌నగర్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 09) : అడుగడుగునా అణిచివేతకు గురైన తెలంగాణ ప్రాంత ప్రజల ఆకాంక్షకు అనుగుణంగా ప్రత్యేక రాష్ట్రాన్ని ఏర్పాటు చేసిన ఘనత సొనియాగాంధీ సొంతమని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. సోనియాగాంధీ జన్మదినం సందర్భంగా కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా తయారు చేయించిన కేక్‌ను ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కట్‌చేసి అభిమానులకు పంచి పెట్టి మాట్లాడారు. ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన సోనియాగాంధీకి ప్రజలు కృతజ్ఞతగా అధికారాన్ని కట్టబెట్టారన్నారు. ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా సుపరిపాలన అందజేస్తామన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో ప్రజలందరు సంతోషంగా ఉండడమే తమ ప్రభుత్వ ధ్యేయమన్నారు. ముందుగా ఎమ్మెల్యే నివాసంవద్ద ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సతీమణితో పాటు పలువురు నాయకులతో కలిసి చీరలను పంచి పెట్టారు. అక్కడి నుండి స్థానిక ఎంపిడిఓ కార్యాలయం ముందు ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అదేవిధంగా ప్రభుత్వ ఆస్పత్రిలోని రోగులకు పండ్లు, బ్రెడ్లు అందజేశారు.

మహాలక్ష్మి పథకం ప్రారంభం..

సోనియాగాంధీ జన్మదినం సందర్భంగా ప్రభుత్వ మహాలక్ష్మి పథకం ద్వారా ప్రవేశపెట్టిన ఉచిత ఆర్టీసీ సేవలను షాద్‌నగర్ బస్టాండ్‌లో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రారంభించారు. అనంతరం ఆర్టీసీ బస్సులో మహిళలతో కలిసి ఆయన అక్కడి నుండి ఫరూక్‌నగర్ మండలం రామేశ్వరం దేవాలయానికి చేరుకున్నారు. దేవాలయంలోని రామలింగేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు మహిళలకు ఉచిత ఆర్టీసీ సేవలు అందజేస్తున్నామన్నారు. మహిళలకు మహాలక్ష్మి పథకం వరం వంటిదని, ఇకపై రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కడి నుంచి ఎక్కడకు వెల్లినా ఎలాంటి ఆర్టీసీ ఛార్జీలు వర్థించవన్నారు. మహిళలకు కేటాయించిన సీట్లల్లో వారినే కూర్చోనిచ్చి గౌరవించడమనేది మన సాంప్రదాయమని, మహిళలను మరింత ఉన్నతంగా చూడాలనే ఉద్దేశ్యంగా గౌరవంగా ఆర్టీసీలో ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని రేవంత్‌రెడ్డి ప్రభుత్వం కల్పించిందన్నారు. నిరుపేదలకు కార్పోరేట్ ఆస్పత్రుల్లో రూ.10లక్షల వరకు ఉచిత వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం జీవో విడుదల చేసిందన్నారు. అందరి ఆరోగ్యమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని, ఈ అవకాశాన్ని పర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీలు తాండ్ర విశాల శ్రవణ్‌రె డ్డి, వెంకట్‌రాంరెడ్డి, నందిగామ ఎంపీపీ ప్రియాంక, ఎంపీటీసీ అరుణ వెంకట్‌రెడ్డి, కౌన్సిలర్ శ్రావణి, నాయకులు చెంది తిరుపతి రెడ్డి, కొంకళ్ల చెన్నయ్య, శివశంకర్‌గౌడ్, యాద య్య యాదవ్, బస్వం అప్ప, బాబర్‌ఖాన్, బాల్‌రాజ్‌గౌడ్, రఘు నాయక్, ఇబ్రహీం, ఆయా మండలాల అధ్యక్షులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సోనియాగాంధీ 77వ జన్మదిన వేడుకలు



కందుకూరు, మేజర్‌న్యూస్(డిసెంబర్ 09): ఏఐసీసీ జాతీయ అగ్రనేత సోనియాగాంధీ 77వ జన్మదిన వేడుకలను కందుకూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కృష్ణనాయక్ ఆద్వర్యంలో నాయకులు మధ్య ఘనంగా నిర్వహించారు. శనివారం కందుకూరు మండల కేంద్రంలో సోనియాగాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమానికి జిల్లాపరిషత్ మాజీ ఫ్లోర్ లీడర్ ఏనుగు జంగారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ...సోనియాగాంధీ తెలంగాణ ప్రధాతని, తెలంగాణ ఇచ్చి ఆదర్శంగా నిలిచారన్నారు. పదవులకు ఆశపడకుండా ప్రజల కోరిక మేరకు అహార్నిషలు కృషి చేసి తెలంగాణ రాష్ట్రం ఇచ్చి ప్రత్యేక రాష్ట్రంతో తెలంగాణ ప్రజల గుండెల్లో నిలిచారన్నారు. తెలంగాన రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన అనతికాలంలోనే ప్రజా తెలంగాణగా నిరూపితమవుతుందని అన్నారు. సీఎం రే వంత్‌రెడ్డి నేతృత్వంలో రాష్ట్రం ప్రగతిపథంలో పయనిస్తుందని ఈసందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ప్రచారకమిటీ సభ్యుడు సరికొండ మల్లేష్, సీనియర్ నాయకులు సత్యనారాయణ, గంగుల ప్రభాకర్‌రెడ్డి, రాణ ప్రతాప్‌రెడ్డి, జిల్లా మైనార్టీ సెల్ ప్రధానకార్యదర్శి అప్జల్‌బేగ్, మూల హన్మంత్‌రెడ్డి, సులేమాన్, పరికొండ పాండు, మండల ఉపాధ్యక్షుడు అజీజ్, యూత్ అధ్యక్షుడు నర్సింహ చారీ,సరికొండ జగన్, యువజన నాయకుడు సౌడపు వెంకటేష్ గౌడ్, నర్సింహ, ఆంజనేయులు, మండల ప్రచారకమిటీ అధ్యక్షుడు కృష్ణ, ఎన్ఎస్‌యుఐ జిల్లా ప్రధానకార్యదర్శి వినోద్ చారీ, సోషల్ మీడియా అధ్యక్షుడు సిద్దేశ్వర్ గౌడ్, సుధాకర్‌రెడ్డి, వెంకటనారాయణరెడ్డి, ఈర్లపల్లి శ్రీకాంత్‌రెడ్డి, మధన్ పాల్‌రెడ్డి, యుగేందర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# స్వరాష్ట్ర కలని సాకారం చేసిన సోనియా గాంధీ

## సోనియా జన్మదిన వేడుకలు ఘనంగా చేసిన కాంగ్రెస్ శ్రేణులు



మహేశ్వరం,మేజర్‌న్యూస్(డిసెంబరు 9 ): తెలంగాణ ప్రజలకు స్వరాష్ట్ర కలని సాకారం చేసిన సోనిగాంధీ అని మాజీ ఎంపీపీ కె రఘుమారెడ్డి అన్నారు.శనివారం మండల కేంద్రంలో సోనియా గాంధీ 77 వ జన్మదిన సందర్భంగా పట్టణ శాఖ అధ్యక్షులు అల్లే కుమార్ ఆధ్వర్యంలో చిత్ర పటానికి పాలభీషేకం చేసి అనంతరం రోగులకు ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్లు పంపిణి చేశారు. ఈ సందర్భంగా రఘుమారెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన 2వ రోజుననే ఆరు గ్యారంటిలలో భాగంగా మహిళాలకు ఉచిత రవాణ సౌకర్యాం ,పది లక్షల ఆరోగ్యశ్రీ ఆరోగ్య బీమాను పథకాలను సిఎం రేవంత్ రెడ్డి అమలు చేయాగా హర్షించదగ్గ విషయమాని అన్నారు. రాష్ట్రంలో మిగత గ్యారంటి పథకాలను నేరవేరుస్తామని తెలిపారు. తెలంగాణ ఇచ్చిన సోనియాగాంధీ రుణ తీర్చుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈశ్వర్, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు రాజు నాయక్, ఆవుల యాదయ్య, మంత్రి అంజయ్య, లాజర్, మోదిని విజయ్, బిక్షపతి, గదగుట్టి జంగయ్య, మోనియా నాయక్, సేవియా, నాయక్, బిక్షపతి నాయక్, దస్రు, శ్రీకాంత్, సోషల్ మీడియా కన్వీనర్ ఏపూరి నర్సింహ్మ తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వాములకు అన్నదాన కార్యక్రమం



మణికొండ, మేజర్ న్యూస్ (డిసెంబర్ 09): మణికొండ మున్సిపల్‌లోని మణికొండ క్వార్టర్స్ ఆంజనేయ స్వామి దేవాలయ ప్రాంగణంలో బిజెపి శివ కుమార్ కుటుంబ సభ్యులు 100 మంది అయ్యప్ప స్వాములకు అన్న దాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం శివకుమార్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. అయ్యప్ప స్వాములు శాలువాతో సత్కరించి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ ఎంపిటిసి రాఘవరెడ్డి, మణికొండ మున్సిపల్ బిజెపి అధ్యక్షులు బీరప్ప, మల్లేష్ గురుస్వామి, జ్ఞానేశ్వర్ స్వామి, ప్రేమ స్వామి, శివరెడ్డి స్వామి, భాస్కర్‌రెడ్డి, కిరణ్, జె.లక్ష్మయ్య, ఏ.నరేష్, నరేందర్(టింకు) తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

- ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.10 లక్షలకు
- మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్ గౌతం
- బస్సులో మహిళలతో కలిసి ప్రయాణించిన కలెక్టర్



చేయూత పథకంను ప్రారంభిస్తున్న కలెక్టర్ గౌతం

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (డిసెంబర్ 09): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతం అన్నారు. శనివారం జిల్లాలోని శామీర్పేట మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన చేయూత పథకంలో భాగంగా జిల్లా కలెక్టర్ గౌతం ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గతంలో రూ.5 లక్షలు ఉన్న ఆరోగ్యశ్రీ పరిమితిని ప్రస్తుతం రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం కింద రూ.10 లక్షలకు పెంచడం జరిగిందని తెలిపారు. ఈ పథకం కింద ప్రభుత్వ ఆసుపత్రులతో పాటు కార్పొరేట్ స్థాయి ఆసుపత్రుల్లో రూ.10 లక్షల వరకు ఉచిత వైద్య సౌకర్యం కల్పించడం జరుగుతుందని కలెక్టర్ గౌతం వివరించారు. ఈ సందర్భంగా ఆరోగ్యశ్రీ పథకంకు సంబంధించిన పోస్టర్ను ఆవిష్కరించారు. అనంతరం ఆరోగ్య కేంద్రం వద్ద రాష్ట్ర ప్రభుత్వం మహిళల కోసం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కలెక్టర్ గౌతం జెండా ఊపి ప్రారంభించి అదే బస్సులో జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డితో కలిసి ప్రయాణించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... మహిళలకు వయస్సుతో సంబంధం లేకుండా బాలికలు, మహిళలు, ట్రాన్స్ జెండర్లు ఆర్టీసీ పల్లె వెలుగు, ఎక్స్ ప్రెస్ బస్సులలో రాష్ట్ర సరిహద్దు వరకు ఎక్కడికైనా ఉచితంగా ప్రయాణం చేయవచ్చని తెలిపారు. దీంతో పాటు మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కోసం జీరో చార్జీ టికెట్ అందించడం జరుగుతుందని.. ఇది మహిళా సాధికారతకు దోహద పడడంతో పాటు ఆర్టీసి బస్సులో ప్రయాణం వల్ల మహిళలకు రక్షణ ఉంటుందని కలెక్టర్ గౌతమ్ అన్నారు. ప్రతి మహిళా ఆర్టీసి బస్సులో ప్రయాణించాలని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో మహిళలు, ప్రజాప్రతినిధులు, నాయకులు, మహిళా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ గౌతం.



# మేడ్చల్ ఎమ్మెల్యేగా చామకూర మల్లా రెడ్డి ప్రమాణ స్వీకారం

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (డిసెంబర్ 09): తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు శనివారం ఉదయం ప్రారంభమయ్యాయి. సభ ప్రారంభం కాగానే నూతన ఎమ్మెల్యేల ప్రమాణ స్వీకారం, ప్రొటెం స్పీకర్ అక్బరుద్దీన్ ఒవైసి నూతన ఎమ్మెల్యేల చేత ప్రమాణస్వీకారం చేయించారు. ఈ సందర్భంగా మేడ్చల్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే చామకూర మల్లా రెడ్డి ప్రమాణస్వీకారం చేశారు. రెండవసారి చామకూర మల్లారెడ్డి శాసనసభలో అడుగుపెట్టారు. ముందుగా శాసన సభలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రమాణస్వీకారం చేశారు.



# దక్కన్ ఫీఠ భూమికి - దక్కిన సముచిత స్థానం

- వికారాబాద్ జిల్లా ముద్దు బిడ్డలకు పెద్ద ఫీటలు
- ఒకరు సీఎం - మరొకరు సభాపతి
- అభివృద్ధికి అగ్రస్థానం కోరుకుంటున్న ప్రజానీకం
- నమ్మకాలను వమ్ముచేయనీయం
- చెన్నారెడ్డి కట్టాడు కోట్ పల్లి చెరువు
  - గడ్డం ప్రసాద్ తెచ్చిన శాటి లైట్ సిటీ
- మాజీ కౌన్సిలర్ సీనియర్ నాయకులు మాణిక్ రెడ్డి



వికారాబాద్,మేజర్న్యూస్(డిసెంబర్09): ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 56 సంవత్సరాల క్రితం మాజీ ముఖ్యమంత్రి మర్రి చెన్నారెడ్డి మంత్రిగా ఉన్న సమయంలో దక్కన్ ఫీఠ భూమిగా పిలిచే వికారాబాద్ జిల్లా ప్రాంతం లో జరిగిన శాశ్వతమైన అభివృద్ధి తప్పితే ఆ తరువాత వివక్షకు గురైన ఈ ప్రాంతానికి చెందిన నాయకులు ఎవ్వరు పట్టించు కోలేదని మాజీ కౌన్సిలర్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాణిక్ రెడ్డి అన్నారు. శనివారం ఆయన వికారాబాద్ విలేకరులతో మాట్లాడుతూ... 1968 లో వికారాబాద్ ప్రాంతంలో కోట్ పల్లి, శివ్వారెడ్డి పేట్, జంటూ పల్లి చెరువులు కట్టారని చెన్న రెడ్డి 1989లో ముఖ్య మంత్రి అయ్యాక రోడ్డు వసతి, మాజీ ఎంపీ స్వర్గీయ జైపాల్ రెడ్డి కేంద్ర మంత్రి , గడ్డం ప్రసాద్ కుమార్ రాష్ట్ర మంత్రిగా ఉన్న సమయంలో వికారాబాద్ పట్టణం ను శాటి లైట్ సిటీగా గుర్తించి వెయ్యి కోట్లు మంజూరి వచ్చినట్లు,పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్ట్, చేవెళ్ల ప్రాణ హిత ప్రాజెక్ట్, వికారాబాద్‌కు మంజీరా పైప్ లైన్ ద్వారా మంచి నీరు అందించారాని తెలిపారు. ప్రత్యేక రాష్ట్రము ఏర్పడ్డాక నియంతల పాలనలో నష్టం జరిగిందని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రాని నిజమైన స్వేచ్ఛ డిసెంబర్ 3 న వచ్చిందని, గడీల ను కూల్చి ప్రజా పరిపాలన కు తేరదించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మన జిల్లా వాసికావడం, అసెంబ్లీ నీ నడిపే సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ ను వరించడం మన ప్రాంత ప్రజలకు దక్కిన గొప్ప గౌరవమని, వికారాబాద్ జిల్లాతో పాటు పశ్చిమ తెలంగాణకు మహర్దశ గా ప్రజలు, రాజకీయ విశ్లేషకు, సీనియర్ నాయకులు భావిస్తున్నారని తెలిపారు. గడ్డం ప్రసాద్ కుమార్ మంత్రి గా కొనసాగిన 2009 - 11 మధ్యలో 79 పాత చెరువులు, కుంటల నుండి పూడిక తీయడానికి 8.75 కోట్లు కాగా జైకా ద్వారా 286 కోట్లు సంవత్సరం పాటు ఢిల్లీకి - హైదరాబాద్‌కు తిరిగి టి. జీ. వెంకటేష్ వద్దకు తన ద్వారనే ప్రతి పాదనలు పంపి మంజూరి చేయించారాని మాణిక్ రెడ్డి తెలిపారు. మోరంగపల్లి - కోట్ పల్లి మీదుగా తాండూర్ రోడ్డుకు సీ. ఆర్. ఎఫ్ నిధులు 42 కోట్లు తెచ్చారన్నారు. దురదృష్టవషాత్తు అటు కేంద్రంలో ఇటు రాష్ట్రంలో కాంగ్రెస్ ఓడిపోవడం వచ్చిన నిధులను సక్రమంగా వినియోగించక పోవడంతో మాజీ మంత్రి హరీష్ రావ్ ను ప్రసాద్ కుమార్ తన హోదాను పక్కన పెట్టి ఓడించిన ప్రజలకోసం ప్రాంత అభివృద్ధిని ఆకాంక్షించి తన తో కలిసి వచ్చి నిధులను వినియోగించు కోవాలని కోరిన పట్టించుకోలేదని, పనులు ప్రారంభించక పోవడంతో ఆర్థిక సంవత్సరం ముగియడం కారణంగా నిధులు ల్యాప్స్ కావడం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రము అన్ని ప్రాంతాల అభివృద్ధికి పనిచేస్తూనే, అన్ని రంగాల్లో వెనుక బాటుకు, వివక్షకు గురైనా దక్కన్ పీఠభూమి కొడంగల్ మట్టిలో పుట్టిన ఓటర్లకు ప్రాతినిధ్యం వహిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి, జిల్లా పరిధిలో నీ తాండూర్ ఎల్మెకన్య లో పుట్టి వికారాబాద్ నియోజకవర్గం నుండి గెలుపొందిన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ గతంలోనే ఈ ప్రాంత చెరువు కోట్ పల్లి ఆయకట్టు క్రింద 9200 ఎకరాలకు సాగు నీరు, కొత్తగడి నుండి కామారెడ్డి గూడ కు లింకు రోడ్డు (పానది)కి 87 లక్షలు కేటాయించి రైతుల పొలాలకు వెళ్లేందుకు మేలు జరిగిందని, పట్టుదల, ఆత్మభిమానం, సమయస్ఫూర్తి, నిరహంకారి, ఓపెన్ హార్ట్, కుదురుతే సహాయము చేయడం - నచ్చకపోతే దూరంగా ఉండటం సామజిక స్వార్థం తప్పా వ్యక్తిగతంగా ఆశ పడని వ్యక్తిత్వం ఆయన బలమణి అదే ఆయనను ప్రజా నాయకుడిగా నిలబెట్టిందని అన్నారు. వికారాబాద్ జిల్లాను రాష్ట్రము లోనే అన్ని మౌలిక సదుపాయలు, ఉపాధి అవకాశాలు, ప్రత్యేకంగా రైతులకు ప్రతి ఎకరాకు సాగు నీరు అందించేందుకు కృచేయని, అప్పా రింగ్ రోడ్డు నుండి మన్నెగూడ, వికారాబాద్ వయా తాండూర్ మీదుగా గుల్బర్గా మధ్యన నాల్గు లైన్ల డివైడర్ తో రోడ్డు, వికారాబాద్ పట్టణం కు రింగ్గు రోడ్డు నిర్మించాలని, ఎం ఎం టి ఎస్ రైలును తాండూర్ వరకు పొడిగించాలని, జిల్లా పరిధిలోని అన్ని బస్సు డిపోలకు కొత్త సర్వీసులు కేటాయించడం, నాల్గు నియోజకవర్గాల ఆసుపత్రుల్లో పూర్తి స్థాయి ప్రభుత్వ వైద్యులను నియమించాలని, విద్యార్థులు ప్రభుత్వం పాఠశాలలో, కళాశాలలో బోధన సిబ్బంది లేకా ప్రయివేట్ లో పీసులు కట్టలేక చదువులకు దూరమౌతున్నారని కీలక పదవుల్లో ఉన్న నాయకులు తమ ప్రాంత ప్రజల సమష్యలు తీరుస్తారని ఆశభావం వ్యక్తం చేశారు.

# బాధిత కుటుంబానికి ఎస్ కేఆర్‌ట్రస్ట్ ద్వారా ఆర్థిక సాయం



ఆర్థిక సహాయం అందజేస్తున్న దృశ్యం.

మర్పల్లి,మేజర్న్యూస్(డిసెంబర్09): మర్పల్లి మండల పరిధిలోని గుర్రంగట్టు తండా గ్రామానికి చెందిన ముడవత్ శంకర్ నాయక్ అకస్మాత్తుగా శుక్రవారం మధ్యాహ్నం మరణించారు. అట్టి విషయం తెలుసుకున్న ఎస్‌కేఆర్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ కొండల్ రెడ్డి మూడవత్ శంకర్ నాయక్ అంత్యక్రియలకు 5 వేల రూపాయలు పంపించగా గ్రామ నాయకులు, గ్రామస్తులతో కలిసి మృతుడి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ఎస్ కే ఆర్ పంపిన నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో కెలవత్ గోవర్ధన్, కేతవత్ రాజు, రమవత్ పాండు, మెగవత్ మాన్య నాయక్, ముడావత్ శ్రీనివాస్, కేలవత్ రవి, మేగావత్ సంతోష్ ,కెలావత్ తరసింగ్, పల్యా శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు



సోనియాగాంధీ జన్మదినం సందర్భంగా సంబరాలు చేసుకుంటున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు.

కుల్కచర్ల, మేజర్ న్యూస్(డిసెంబర్09): తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేరుస్తూ అమరుల త్యాగఫలంతో స్వరా రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియా గాంధీ కారణ జన్మురాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు భీంరెడ్డి, కాంగ్రెస్ పార్టీ బ్లాక్ టు అధ్యక్షులు భరత్ కుమార్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బిఎస్ ఆంజనేయులు తెలిపారు. మండల కేంద్రంలోని తెలంగాణ చౌరస్తాలో సోనియాగాంధీ జన్మదినం సందర్భంగా కేకు కట్ చేసిసీట్లు పంచుకున్నారు. అనంతరం ఆర్టీసీ బస్సుల్లో మహిళలు ఉచిత ప్రయాణం చేసే ఆరు గ్యారంటీలలో మహాలక్ష్మి పథకాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... వందలాదిమంది విద్యార్థుల ఆత్మబలియానంతో సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో ప్రజలకు ఇచ్చిన హామీల మేరకు సోనియాగాంధీ జన్మదినాన్ని పురస్కరించుకొని మహాలక్ష్మి పథకాన్ని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అమలు చేస్తుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు కుమ్మరి స్వామి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ తుప్పల్లి వెంకటేశం, మాజీ ఎంపీటీసీ విటల్ నాయక్,ఎంపీటీసీ ఆనందం,రవీందర్ నాయక్,శంకర్ నాయక్ ఇప్పాయిపల్లి సర్పంచ్ అనురాధ బాల్ రెడ్డి, కొమ్ము శ్రీనివాస్,వార్డు సభ్యులుమోత్కూర్ వెంకటేష్,ఇదిగల శ్రీనివాస్, కృష్ణయ్య,భీమయ్య, నీల్య నాయక్,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# శివాజీనగర్ కాలనీలో ఘనంగా రుద్రాభిషేకం



రుద్రాభిషేకంలో పాల్గొన్న భక్తులు.

వికారాబాద్,మేజర్న్యూస్( డిసెంబర్09): వికారాబాద్ పట్టణంలోని శివాజీ నగర్ కాలనీలో శనివారం ఉదయం బాల భక్త సమాజం ఆధ్వర్యంలో రుద్రాభిషేకం ఘనంగా జరిగింది. కార్తీక మాసంలో ఎంతో భక్తిశ్రద్ధలతో నిర్వహించే రుద్రాభిషేకం కార్యక్రమమాన్ని భక్తులు శివాజీ నగర్ కాలనీలో ఘనంగా నిర్వహించారు. శివునికి ప్రత్యేక పూజలు చేస్తూ, ఆట పాటలు, భజనలతో అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 24వ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ టి. శ్రీదేవి, బిజెపి పార్టీ వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు సదానంద్ రెడ్డి, కాలనీ ప్రముఖులు సోమ నర్సిములు, జగన్నాథ్రెడ్డి, బాలరాజ్, శేఖర్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

- కాంగ్రెస్‌పార్టీ ఎంపీటీసీ, సర్పంచ్ స్థానాలను గెలుచుకోవాలి
- ప్రభుత్వ పథకాలు పేదలకు అందించాలి
- ఉచిత బస్సు సౌకర్యం సద్వినియోగం చేసుకోవాలి
- ఇంచార్జీ పామెన భీం భరత్
- ఘనంగా సోనియాగాంధీ పుట్టినరోజు వేడుకలు



చేవెళ్ల, మేజర్‌న్యూస్(డిసెంబర్ 9) ః స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్‌పార్టీ కార్యకర్తలు పనిచేయాలని, సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాలను గెలిపించుకోవాలని కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల నియోజకవర్గం ఇంచార్జీ పామెన భీం భరత్ అన్నారు. శనివారం చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పార్టీ అధినేత్రి సోనియాగాంధీ పుట్టినరోజు సందర్భంగా కార్యకర్తలతో కలిసి కేక్‌కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేయాలని సూచించారు. అసెంబ్లీ ఎన్నికల్లో చేవెళ్లలో కాంగ్రెస్ పార్టీ ఓటమి చెందిన నైతిక విజయం కాంగ్రెస్‌దేనన్నారు. తను ఓటమి చెందిన బాధపడడం లేదని, కార్యకర్తలకు అందుబాటులో ఉంటానన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో కాంగ్రెస్ పార్టీ గెలుపుకు కృషి చేస్తానని, అభ్యర్థుల కోసం ప్రతి గ్రామంలో ప్రచారం చేస్తానని తెలిపారు. గ్రామస్థాయిలో పార్టీని బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మెజార్టీ స్థానాలను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. సోనియాగాంధీ దయా వల్లే తెలంగాణ రాష్ట్రం వచ్చిందని, ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి అధికారం ఇచ్చిన సోనియాగాంధీ రుణం తీర్చుకున్నారన్నారు. పదేళ్లు నమ్మి అధికారం ఇచ్చిన కేసీఆర్ ప్రభుత్వానికి ప్రజలు తగిన బుద్ధి చెప్పారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న పథకాలను పేదలకు అందేలా చూడాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారంటిలో 2 గ్యారంటిలు అమలు చేశామన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం పక్కా అమలు చేస్తుందని తెలిపారు.



మహిళలు ఉచిత బస్సు సౌకర్యం సద్వినియోగం చేసుకోవాలి.....

కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియాగాంధీ పుట్టినరోజు సందర్భంగా ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం ప్రారంభించిందని కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల నియోజకవర్గం ఇంచార్జీ పామెన భీం భరత్, చేవెళ్ల సర్పంచ్ బండారి శైలజాఆగిరెడ్డి అన్నారు. మహాలక్ష్మి పథకంలో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రారంభించిందని తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డి వంద రోజుల్లో ఆరు గ్యారంటిలను అమలు చేస్తారన్నారు. కాంగ్రెస్ పాలనలోనే పేద ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో చేవెళ్ల అసెంబ్లీ కమిటీ చైర్మెన్ చింపుల సత్యనారాయణరెడ్డి, డీసీసీ మాజీ అధ్యక్షులు పడాల వెంకటస్వామి, చేవెళ్ల, ముడిమ్యాల సహకార సంఘం చైర్మెన్లు దేవర వెంకట్‌రెడ్డి, గోనే ప్రతాప్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు బండారి ఆగిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు వీరేందర్‌రెడ్డి, సీనియర్ నాయకులు బల్వంత్‌రెడ్డి, మండల మహిళా అధ్యక్షురాలు దేవర సమతావెంకట్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి గోనె సరితాప్రతాప్‌రెడ్డి, పీసీసీ సంయుక్త కార్యదర్శి బి.శ్రీనివాస్‌గౌడ్, మాజీ సర్పంచులు పడాల ప్రభాకర్, దవల్గారి గోపాల్‌రెడ్డి, మున్నూర్ నర్సింలు, మండల యూత్ అధ్యక్షులు మద్దెల శ్రీనివాస్, మాజీ ఉపసర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్, నాయకులు పెంటయ్యగౌడ్, మున్నూర్ జనార్ధన్, మాధవరెడ్డి, వెంకట్‌రెడ్డి, రామకృష్ణ, బురాన్ సత్తయ్య తదితరులు ఉన్నారు.

# ఘనంగా ఉప్పరిగూడలో సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

- సోనియా నిస్వార్థ నాయకురాలు
- సోనియా పుట్టిన వేడుకల్లో.. మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం
- ముఖ్యమంత్రి రేవంత్ చిత్రపటానికి పాలాభిషేకం
- కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బోసుపల్లి వీరేష్ కుమార్



యాచారం మేజర్ న్యూస్ (డిసెంబర్ 09) ఇబ్రహీం పట్నం మండల పరిధిలో ఉప్పరిగుడలో శ్రీమతి సోనియా గాంధీ 78వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. శనివారం అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజల త్యాగాల ఫలితంగా ప్రత్యేక రాష్ట్రాన్ని ఇచ్చిన దేవత సోనియా తల్లి అని గుర్తు చేశారు. ఆమె పుట్టిన రోజున తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన రెండు రోజులలో మహాలక్ష్మి పథకం కింద ఆర్టీసీలో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించడం జరిగింది . పల్లె వెలుగు. ఎక్స్ప్రెస్. ఆర్డినరీ. సిటీ ఎక్స్ప్రెస్ లలో తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడి నుండి ఎక్కడికైనా ఉచితంగా ప్రయాణించవచ్చని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమలు చేశారు. మహిళలు ఆర్టీసీ ఉచిత ప్రయాణాన్ని హర్ష వ్యక్తం చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండు రోజులు కాకముందే ఆరు గ్యారంటీలలో రెండు పథకాలను అమలు చేయడం ఆశించదగ్గ విషయమని ప్రజలు కోరుతున్నారు. ముఖ్యమంత్రి చిత్రపటానికి ప్రజలు పార్టీ కార్యకర్తలు నాయకులు పాలాభిషేకం కార్యక్రమాన్ని నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ పేద ప్రజల కోసం పనిచేస్తుందని హర్ష వ్యక్తం చేశారు. ఈ కార్య క్రమంలో పో రెడ్డి శ్రీనివాస్ రెడ్డి. జమ్మిటి ధర్మారెడ్డి. నరాల సురేందర్ .బూడిద రామ్ రెడ్డి. ఏ రజినీకాంత్ .ముదువు సుమన్. సురేష్. ఓరుగంటి రాజు. నాగరాజు .నరాల రాజు. జంగయ్య పాల్గొన్నారు.

# ఘనంగా సోనియాగాంధీ జన్మదిన వేడుకలు

కొందుర్గు, మేజర్ న్యూస్ (డిసెంబర్ 9 ) : ఏఐసిసి అగ్రనేత శ్రీమతి సోనియాగాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా జురుపుకున్నారు. శనివారం కొందుర్గు మండల కేంద్రంలో సోనియాగాంధీ జన్మదినం సందర్భంగా కేక్ కట్‌చేసి పేదప్రజలకుస్వీట్లు, పండ్లు అందజేశారు. అదేవిదంగా ముట్పూర్ గ్రామానికి చెందిన కనకమామిడి అంజయ్య, టేకులపల్లి గ్రామానికి చెందిన మంత్రి మల్లేష్ ఆద్వర్యంలో సోనియాగాంధీ పుట్టినరోజు జరుపుకున్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రతి ఒక్కరు సమాజంలో సేవాగుణం అలవర్చుకోవాలని అన్నారు. అందరు ఐకమత్యంగా మెలగాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాములుగౌడ్, గోపాల్, తదితరులు పాల్గొన్నారు.



# అయ్యప్ప నామస్మరణతో మార్మోగిన ఆలయం

-కన్నులపండువగా అయ్యప్పస్వామి వార్షికోత్సవం -పాడిని కాల్చిన సుదర్శన్



చేవెళ్ల, మేజర్‌న్యూస్(డిసెంబర్ 9) ః చేవెళ్ల పట్టణంలోని అయ్యప్ప స్వామి ఆలయ వార్షికోత్సవం శనివారం కన్నుల పండువగా జరిగింది. గురుస్వామి ఎంఎం కృష్ణన్ ఆధ్వర్యంలో ఉదయం గణపతి పూజ, సుబ్రమణ్య స్వామి, అయ్యప్ప స్వామికి అభిషేకాలు, ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. స్వామియే శరణం అయ్యప్ప.... శరణం శరణం అయ్యప్ప..... స్వామి శరణం అయ్యప్ప అంటూ అయ్యప్ప నామస్మరణతో 18మెట్ల మహాపడి పూజ ఘనంగా నిర్వహించారు. చేవెళ్లకు చెందిన కొజ్జెంకి సుదర్శన్ అయ్యప్పస్వామి పడిని కాల్చి మొక్కులు చెల్లించుకున్నారు. అయ్యప్పమాలధారణ స్వాములు పేటతుల్లి ఆడారు. ఆలయ వార్షికోత్సవం సందర్భంగా భక్తులు ఆలయాన్ని పూలమాలలు, విద్యుత్ దీపాలతో అందంగా అలంకరించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆలయం మొత్తం అయ్యప్పనామస్మరణతో మార్మోగింది.

# శ్రీశైలం భ్రమరాంబ మల్లికార్జున స్వామిని దర్శించుకున్న బుద్ధొలు శ్రీరాములు



మణికొండ, మేజర్ న్యూస్ (డిసెంబర్ 09)ః తెలంగాణ సాధారణ ఎన్నికలలో రాజేంద్ర నగర్ గడ్డపై ఎమ్మెల్యేపై ప్రకాశ్‌గౌడ్ విజయం సాధించనందుకు మణికొండ మున్సిపల్ బిఆర్ఎస్ అధ్యక్షులు బుద్దొలు శ్రీరాములు శనివారం శ్రీశైలం భ్రమరాంభ మల్లికార్జున స్వామి వారి దర్శనం చేసుకొని నియోజకవర్గం మరింత అభివృద్ధి చేయాలని ప్రకాశ్‌గౌడ్ పాలనలో ప్రజల సమస్యలు తీరాలని కొరారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఏర్పుల కుమార్, సంఘం శ్రీకాంత్, శ్రవణ్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు



మణికొండ, మేజర్ న్యూస్ (డిసెంబర్ 09)ః సోనియాగాంధీ జన్మదినం పురస్కరించుకొని రాజేంద్రనగర్ డివిజన్‌లోని డివిజన్ అధ్యక్షులు ప్రభాకర్‌రెడ్డి ఆద్వర్యంలో రక్తధాన శిభిరం ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా మణికొండ మున్సిపల్ చైర్మన్ కస్తూరి నరేందర్ ముఖ్యఅతిధిగా పాల్గొని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సాయికిరణ్‌రెడ్డి, కిట్టు, శ్రీనివాస్‌రెడ్డి, ఖలీద్, సాయి, రాజశేఖర్‌రెడ్డి, గొవర్ధన్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి, భరత్‌రెడ్డి, లక్ష్మీనారాయణ, ముత్యాలు, జితేందర్, కిరణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఏబీవీపీ రాష్ట్ర కార్యావర్గ సభ్యురాలిగా బిందు



మహేశ్వరం,మేజర్‌న్యూస్(డిసెంబరు 9): ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలిగా మహేశ్వరం నగరానికి చెందిన బిందు నియమితులు అయ్యారు ఢిల్లీలో జరుగుతున్న ఎబివిపి 69 వ జాతీయ మహాసభలో భాగంగా తెలంగాణ ప్రాంత కమిటీలో భాగంగా శుక్రవారం రోజు బిందు నియమించారు ఏబీవీపీ రాష్ట్ర కమిటీకి కృతజ్ఞతలు తెలిపారు తనపై నమ్మకంతో ఉంచిన బాధ్యతను విద్యారంగంలో ఉన్న సమస్యలపై పోరాడుతానని చెప్పారు. మహేశ్వర నగర కమిటీకి వీరప్పట్నం జిల్లా కన్వీనర్ సాయిచరణ్‌కి రాష్ట్ర వర్కింగ్ కమిటీ మెంబర్ శ్రీరామ్‌కి కృతజ్ఞతలు తెలిపారు.

# తెలంగాణ రాష్ట్రంలో ప్రజా సంక్షేమ పాలన మొదలైంది

★ టీ.పీసీసీ ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్




మహిళలకు ఉచిత బస్సును ప్రారంభిస్తున్న వజ్రేష్ యాదవ్

పీర్జాదిగూడ, మేజర్‌న్యూష్ (డిసెంబర్ 09)ః తెలంగాణ రాష్ట్రంలో ప్రజా సంక్షేమ పాలన మొదలైందని టీ.పీసీసీ ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు. శనివారం నాడు ఉప్పల్ అర్టీసీ డిపో వద్ద తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకంలోని ఉచిత బస్సు సౌకర్యాన్ని ప్రారంచిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎన్నికలలో ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుంటామని ఆరు గ్యారంటీలలో భాగంగా ఇప్పటికే మహిళలకు ఉచిత బస్సు సర్వీసుతో పాటు ఆరోగ్య శ్రీ పరిమితి పది లక్షల రూపాయలకు పెంపు పథకాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా రాష్ట్ర వ్యాప్తంగా రెండు హామీలను ఆమలు చేయడం సంతోషకరమైన అంశమని అన్నారు.

**నియంత పాలనకు స్వస్తి... ప్రజా పాలన మొదలు...** తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన నాటి నుండి రాష్ట్రంలో నియంత పాలన సాగిందని ఇక నుండి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రజా సంక్షేమ పాలన మొదలైందని అన్నారు. ఎన్నికలలో ఇచ్చిన ప్రతి హామీని ఆమలు చేసి ప్రజల కాంగ్రెస్ పార్టీ ప్రజా పక్షాన ఉందని నిరూపిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బీ బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్, బోడుప్పల్, పీర్జాదీగూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోగుల నరసింహ రెడ్డి, తుంగతుర్తి రవి, నాయకులు రాపోలు రాములు, కార్పొరేటర్లు కొత్త దుర్గమ్మ, పొద్దుటూరి శోభారాణి, గుర్రాల రమా, పులకండ్ల హేమలత, జంట కార్పొరేషన్ల మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాళ్లు జి.సమత యాదవ్, శ్రీతల బద్రూ నాయక్, శేరి సవితారెడ్డి, నాయకులు దానగళ్ల యాదగిరి, పులకండ్ల జంగారెడ్డి, తోటకూర రవీందర్ యాదవ్,దర్గా సుధాకర్ రెడ్డి, వంగేటి ప్రభాకర్ రెడ్డి, చింతల నరసింహ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అద్రాస్‌పల్లి భూములు కబ్జాకు గురికాకుండా అవసరమైన చర్యలు

- భూములపై కీసర ఆర్డీవో రాజేశ్ కుమార్ కు బాధ్యతలు అప్పగింత
- రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దు
- జిల్లా కలెక్టర్ గౌతం



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (డిసెంబర్ 09)ః మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని కీసర రెవెన్యూ డివిజన్ పరిధిలో ఉన్న మూడు చింతల పల్లి, అద్రాస్ పల్లి భూముల విషయంలో రైతులు ఎలాంటి ఆందోళన చెందకూడదని ఈ విషయంలో సంబంధిత ఆర్డీవో రాజేశ్ కుమార్ నేతృత్వంలో భూములకు సంబంధించి అందరికీ న్యాయం జరిగేలా అవసరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ గౌతమ్ అన్నారు. శనివారం అద్రాస్ పల్లి భూములపై ప్రత్యేక అధికారిగా కీసర ఆర్డీవో రాజేశ్ కుమార్ కు బాధ్యతలు అప్పగించి పూర్తి వివరాలతో కూడిన సమాచారాన్ని తనకు అందచేయాలని ఆదేశించారు. ఈ ప్రాంతంలో కబ్జాకు గురైన ప్రభుత్వ భూములకు సంబంధించి స్థానికులెవరూ ఆందోళన చెందరాదని తెలిపారు. అద్రాస్ పల్లి గ్రామంలోని సర్వే నెంబర్ 235లో ఉన్న పదిహేను ఎకరాల ప్రభుత్వ భూమిని ఎవరూ ఆక్రమించకుండా అవసరమైన చర్యలు చేపట్టామని అందుకు ప్రత్యేకంగా కీసర ఆర్డీవో రాజేశ్ కుమార్ కు బాధ్యతలు అప్పగించినట్లు వివరించారు. ఈ భూములను సర్వే చేయించడం కూడా జరుగుతుందని... కబ్జాకు పాల్పడినట్లయితే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ గౌతమ్ స్పష్టం చేశారు.

# మహిళల మేలు కోరి ప్రభుత్వం బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తుంది

- ఈ అవకాశాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలి
- ఆరు గ్యారంటీ పథకాలను ప్రభుత్వం అమలు చేయనుంది
- తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి వెల్లడి



మహిళలకు ఉచిత బస్సు పథకాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

తాండూరు మేజర్ న్యూస్ (డిసెంబర్ 09)ః మహిళల మేలు కోరి వారి సౌకర్యార్థం ప్రభుత్వం మహాలక్ష్మి పథకాన్ని ప్రవేశపెట్టి ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించి సౌకర్యం ఏర్పాటు చేసిందని తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. తాండూరు ఆర్టీసీ డిపో లో శనివారం నాడు మహాలక్ష్మి పథకాన్ని జెండా ఊపి ప్రారంభించారు.ఎమ్మెల్యే బస్సులో ఎక్కి వివిధ ప్రాంతాలకు వెళ్ళవలసిన మహిళలకు జీరో టిక్కెట్టును అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం తెలంగాణ ప్రజల మేలు కోసం ఆరు గ్యారంటీ పథకాలను ప్రకటించిందని ఆయాన గుర్తు చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు అన్ని పథకాలను అమలు జరపనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు. మహిళలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని చర్యలు తీసుకోవాలని ఆర్టీసీ డిపో మేనేజర్ సమత రెడ్డికి సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు: ధారసింగ్, రవిగౌస్, అజయ్ ప్రసాద్, ప్రభాకర్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, బాల్ రెడ్డి, మహిళ నాయకురాళ్లు :సునీత సంపత్, మధులత, శోభారాణి తదితరులు ఉన్నారు.

# ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు



సోనియా గాంధీ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేస్తున్న నాయకులు

మోమిన్‌పేట్,మేజర్‌న్యూస్ (డిసెంబర్ 09)ః తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీకి రుణపడి ఉంటామని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శంకర్ యాదయ్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోనియా గాంధీ జన్మదిన వేడుకలు నిర్వహించి కేక్ కట్ చేసి ఒకరినొకరు స్వీట్లు తినిపించుకొని ఘనంగా శ్రీమతి సోనియా గాంధీ జన్మదిన వేడుకలు నిర్వహించామని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందని అన్నారు 6 గ్యారంటీలతో రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్ కుమార్ అసెంబ్లీలో ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా కృతజ్ఞతలు తెలిపి మరియు తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్‌గా బాధ్యతలు చేపట్టి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషితో వికారాబాద్ జిల్లాను మరింత అభివృద్ధి చేస్తారని ఆయన అన్నారు. అనంతరం బస్ స్టేషన్ లో మహిళల ఉచిత బస్సు ప్రయాణంలో భాగంగా జెండా ఊపిస్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో నాయకులు మహేందర్ రెడ్డి, మహంతు స్వామి, సిరాజుద్దీన్, మానేయ యాదవ్, సురేందర్, బాగ్దాద్ అస్లాం, గిరి సింగ్, సంగమేశ్వర్, మల్లారెడ్డి, మహేందర్ చారి, బొడ్డు శ్రీనివాస్ రెడ్డి, మండల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సోనియా గాంధీ 77వ జన్మదిన వేడుకలు

★ హాజరైన మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి



జన్మదిన వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్‌శ్రేణులు

పీర్జాదిగూడ, మేజర్‌న్యూస్(డిసెంబర్ 09)ః టీపీసీసీ ఉపాధ్యక్షులు మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి తోటకూర వజ్రేష్ యాదవ్ బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు పోగుల నరసింహా రెడ్డి ఆధ్వర్యంలో బోడుప్పల్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా సోనియా గాంధీ 77వ జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రాన్ని సాకారం చేసిన సోనియా గాంధీకి రుణపడి ఉంటామని ప్రజాసంక్షేమమే లక్ష్యంగా పని చేస్తాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రధాన కార్యదర్శిలు, కార్పొరేటర్లు, కంటెస్టెంట్ కార్పొరేటర్లు, బీసీ సెల్, ఎస్సీ సెల్, మైనారిటీ సెల్, మహిళా కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నూతన మంత్రి మండలిలో బంజారా ప్రతినిధులకు అవకాశం కల్పించాలి

★ ఆలిండియా బంజారా సేవా సంఘ్ తెలంగాణ రాష్ట్ర కమిటీ డిమాండ్



పీర్జాదిగూడ, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 09)ః తెలంగాణ రాష్ట్ర నూతన మంత్రిమండలిలో బంజారా ప్రతినిధులకు అవకాశం కల్పించాలని ఆలిండియా బంజారా సేవా సంఘ్ తెలంగాణ రాష్ట్ర కమిటీ రాష్ట్ర ముఖ్యమంత్రిని డిమాండ్ చేశారు. శనివారం ఆలిండియా బంజారా సేవా సంఘ్ రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షులు ఇస్లావత్ రామచంద్రనాయక్ అధ్యక్షతన నిర్వహించిన ప్రెస్ మీట్‌లో మాట్లాడుతూ... రాష్ట్రంలో 10శాతం ఉన్న గిరిజనుల్లో 7.5 శాతం ఉన్న బంజారా లకు మంత్రిమండలిలో స్థానం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐబిఎస్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కిషన్ రాథోడ్, ప్రధాన కార్యదర్శి సోమలాల్ నాయక్ రాష్ట్ర కార్యదర్శిలు భూక్య సుమన్, కేతావత్ సుభాష్ నాయక్, విష్ణు నాయక్, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు నానావత్ రెడ్యానాయక్, ట్రెజరర్ డిఎస్ నాయక్ పాల్గొన్నారు.

# ఆర్జికేలో ఘనంగా సోనియాగాంధీ జన్మదిన వేడుకలు



కీసర, మేజర్ న్యూస్ (డిసెంబర్ 09)ః

ఏఐసీసి అధ్యక్షురాలు సోనియాగాంధీ జన్మ దిన వేడుకలు అహ్మద్ గూడ ఆర్జికే కాలనీలో వైభవంగా జరిగాయి. శనివారం కూతటి రాజు ఆధ్వర్యంలో జరిగిన సోనియామ్మ బర్త్ డే వేడుకల్లో భాగంగా కాం గ్రెస్ పార్టీ నాయకులు, కాలనీ వాసులు కేక్ కట్ చేసి అందరికి పంచిపెట్టారు. కార్యక్రమంలో బీసీ సెల్ అధ్యక్షులు పోతారాజు రాములు, ఎస్సి సెల్ అధ్యక్షలు సిరిసిల్ల శ్రీనివాస్, ఎ.నాగరాజు. రవి, వెంకటేశ్ శాల్మీ, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జాతర పేరుతో దోచుకుంటున్న నిర్వాహకులు

- గ్రామపంచాయతీలకు ఆదాయం కరువు
- పంచాయతీలకు జాతరలో వాటా ఇవ్వాలంటూ సర్పంచ్‌లు



జాతరలో ప్రార్థనలు చేస్తున్న భక్తులు

ధారూర్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 09)ః గ్రామపంచాయతీలకు ఎలాంటి ఆదాయం లేకుండా జాతర నిర్వాహకులే ఆ జాతరలో వచ్చే ఆదాయాన్ని ఎక్కడికో తీసుకు వెళుతున్నారని స్థానిక గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జాతరలో దుకానుదారుల నుండి ఒక్కో దుకాణం నుండి 2000 నుండి 5000 వరకు వారికి గిరాకీ ఉన్నా లేకపోయినా సరే ముక్కుపిండి డొనేషన్ల పేరుతో వసూలు చేస్తున్నారు. ఈ మెథడిస్ట్ జాతర మండల పరిధిలోని స్టేషన్ ధారూర్, దోర్నాల్ గ్రామ పంచాయతీల పరిధిలో ఉంది. ఈ జాతరకు తెలంగాణ రాష్ట్రంతో పాటు ఆంధ్ర ప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్ర, తమిళనాడు, కేరళ రాష్ట్రాల నుండే కాకుండా దేశంలోని వృధా ప్రాంతాల నుండి భక్తులు పెద్ద ఎత్తున వస్తుంటారు. భక్తులు ఎక్కువగా రావడంతో స్టేషన్ ధారూర్, దోర్నాల్ పరిసర ప్రాంతాల వచ్చే భక్తులు ప్లాస్టిక్ కవర్లు మొదలగు ప్లాస్టిక్ బాటిల్లు, చెత్తాచెదారం, మలమూత్రాలతో పరిసరాలను అపరిశుభ్రం చేస్తారు. భక్తులు పెద్ద ఎత్తున జాతరకు రావడంతో అపరిశుభ్రమైన ఈ ప్రదేశాన్ని గ్రామపంచాయతీ కార్మికులు పరిశుభ్రం చేసేందుకు ఎంతో శ్రమిస్తారు. అంతేకాకుండా జాతర వెలుపల కూడా గ్రామ పంచాయతీ ట్రాక్టర్ సహాయంతో వీటిని తొలగించు పరిసరాలను శుభ్రంగా ఉంచుతున్నామనీ సర్పంచ్ తెలిపారు. ఇలా ఉంచుతున్నప్పటికీ జాతర నిర్వాహకులు గ్రామపంచాయతీకి ఎలాంటి నిధులు సమకూర్చడం లేదని ఆ గ్రామాల సర్పంచులు అధికారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



జాతరలోని చెత్త చెదారాన్ని శుభ్రం చేస్తున్న గ్రామ పంచాయతీ కార్మికులు.

పంచాయతీరాజ్ సిబ్బంది ధారుర్ ఎంపీఓ షఫీ ఉల్లా తో పాటు పూడూర్, కోట్‌పల్లి ఎంపీ ఓలు ఈ జాతరలో విధులు నిర్వహిస్తున్నారు. వీరితో పాటు ధారూర్, కోట్ పల్లి, యాలాల్ మండలాలకు చెందిన పంచాయతీ కార్యదర్శులు 52 మంది, వివిధ గ్రామాల పారిశుద్ధ్య కార్మికులు 64 మంది మొత్తం ఒక 122 మంది సిబ్బంది ఈ మెథడిస్ట్ జాతరలో భక్తుల సౌకర్యార్థం పనిచేస్తూ ఉన్నారు. పోలీస్ సిబ్బంది జాతరకు వచ్చే భక్తులను అదుపు చేస్తూ వారికి సౌకర్యాన్ని కల్పిస్తున్నారు. వీరే కాకుండా ఇతర శాఖల సిబ్బంది కూడా జాతరకు వచ్చే భక్తుల కోసం సౌకర్యాన్ని కల్పిస్తున్నారు. ఈ జాతరకు వేల లక్షల సంఖ్యలో భక్తులు వచ్చి ముడుపులు చెల్లిస్తూ ఉంటారు. అయినప్పటికీ భక్తులకు జాతర నిర్వాహకులు ఎలాంటి సౌకర్యాలు కల్పించకుండా ఇక్కడ వచ్చిన ఆదాయాన్ని ఎక్కడికో తీసుకు వెళుతున్నారు. కాని ఇక్కడ మాత్రం ఎలాంటి అభివృద్ధి చేపట్టడం లేదని చుట్టుపక్కల గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జాతర ముగిసిన తర్వాత చెత్తాచెదారంతో మలమూత్రాలతో పరిసర ప్రాంతాలు నిండిపోవడంతో దుర్వాసన వస్తోందని గత ఏడాది కూడా స్టేషన్ ధారూర్, దోర్నాల గ్రామపంచాయతీలకు జాతర నిర్వాహకులు పరిశుభ్రం చేసేందుకు ఎలాంటి నిధులు ఇవ్వకుండా వెళ్లిపోయారని ఇప్పటికైనా అధికారులు స్పందించి గ్రామపంచాయతీలకు కొంత వాటాను కల్పించాలని ఆవేదన వ్యక్తం చేశారు.



# తెలంగాణ రాష్ట్ర ప్రజల గుండెల్లో సోనియమ్మ త్యాగం చిరస్మరణీయం

### షాద్‌నగర్ శాసన సభ్యులు వీర్లపల్లి శంకర్



ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌ను సన్మానించిన కృష్ణారెడ్డి

కొందుర్గు, మేజర్ న్యూస్ (డిసెంబర్ 9): తెలంగాణ రాష్ట్ర ప్రజల గుండెల్లో సోనియ మ్మత్యాగం చిరస్మరణీయం అని షాద్‌నగర్ శాసనసభ్యులు వీర్లపల్లి శంకర్ అన్నారు. శనివారం కొందుర్గు మండల పరిధిలోని చిన్న ఉమ్మెంత్యాల గ్రామానికి చెందిన రాయికంటి కృష్ణారెడ్డి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ... షాద్‌నగర్ నియోజకవర్గం ఎమ్మెల్యేగా వీర్లపల్లి శంకర్ గెలవడం సంతోషంగా ఉందన్నారు. గ్రామీణ ప్రాంతాలలోని బడుగు బలహీన వర్గాల పేద ప్రజలకు అండగా నిలుస్తానని తెలిపారు. అన్ని రంగాలలో రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని అన్నారు. అదేవిదంగా సోనియా గాంధీ జన్మదినం సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలోని మహిళలకు ఆర్‌టిసి బస్సులలో ఉచిత ప్రయానం అమలు చేయడం గర్వించదగ్గ విషయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణారెడ్డి హరిష్‌రెడ్డి, తదితరులు పాల్గోన్నారు.

# సోనియా గాంధీ 78వ జన్మదిన వేడుకలు

★రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చల్లా నరసింహారెడ్డి



బాలాపూర్ మేజర్ న్యూస్(డిసెంబర్ 09); మంద మల్లమ్మ చౌరస్తా దగ్గర కాంగ్రెస్ పార్టీ అధినేత సోనియా గాంధీ 78వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు చల్లా నరసింహారెడ్డి హాజరయ్యారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద సోనియా గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన అనంతరం రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు చల్లా నరసింహారెడ్డి కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షులు వెంకటేష్ గౌడ్, మునిసిపల్ కార్పొరేషన్ అధ్యక్షుడు సామిడి గోపాల్ రెడ్డి, కార్పొరేటర్లు కవిత బాల్ రెడ్డి, సిద్దాల శ్రీశైలం, ఎడ్ల మల్లేష్ ముదిరాజ్, కార్పొరేషన్ అధ్యక్షులు కాంటెస్టెడ్ కార్పొరేటర్లు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మహిళా నాయకురాళ్ళు ఎన్ ఎస్ యు ఐ యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఉచిత బస్సు ప్రయాణాన్ని జెండా ఊపి ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే



మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని జెండా ఊపి ప్రారంభిస్తున్న మాజీ ఎమ్మెల్యే

కొడంగల్ రూరల్, మేజర్ న్యూస్, (డిసెంబరు 9): తెలంగాణ రాష్ట్ర సీఎం ఎనుముల రేవంత్‌రెడ్డి శనివారం హైదరాబాద్‌లో అసెంబ్లీ ఆవరణలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారంటిల్లో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ.10 లక్షల ఆరోగ్య శ్రీ పథకాన్ని ప్రారంభించారు. సీఎం ఎనుముల రేవంత్‌రెడ్డి సొంత నియోజకవర్గం కొడంగల్‌లో మహలక్ష్మి పథకంలో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ కార్యక్రమాన్ని తాండూర్ ఆర్టీసీ డీపో మేనేజర్, అధికారులతో కలిసి కొడంగల్ మాజీ ఎమ్మెల్యే ఆర్.గురునాథ్‌రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారంటిలను సీఎం ఎనుముల రేవంత్‌రెడ్డి అమలు చేయనున్నట్లు తెలిపారు. అందులో భాగంగా 2 గ్యారంటిలను అమలు చేయడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నందారం ప్రశాంత్, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి క్రిష్ణంరాజు, పార్టీ పట్టణ అధ్యక్షుడు నయీమ్, పట్టణ వర్కింగ్ ప్రసిడెంట్ దాము, సర్పంచ్ శంకర్‌నాయక్, వెంకటయ్యగౌడ్, గోపాల్‌గౌడ్, బస్వరాజ్, రాములు, వెంకట్‌రెడ్డి, ప్రకాశ్, క్రిష్ణ, మొగులయ్య, దత్తునాయక్ తదితరులు పాల్గొన్నారు.



ఆర్టీసీ బస్సులో ఉచిత బస్సు ప్రయాణ టికెట్‌ను చూయిస్తున్న మాజీ ఎమ్మెల్యే

# సోనియాగాంధీ 77వ జన్మదిన వేడుకలు



జల్ పల్లి, మేజర్ న్యూస్ (డిసెంబర్09):తెలంగాణ ప్రదాత సోనియాగాంధీ 77వ జన్మదిన వేడుకలు రామకృష్ణాపురం డివిజన్ లో పున్నా గణేష్ నేత ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.శనివారం రామకృష్ణాపురం చౌరస్తాలో మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి, యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిలుక ఉపేందర్ రెడ్డి, రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ బండి మధుసూదన్ రావు ఏఐసీసీ మాజీ అధ్యక్షురాలు సోనియాగాంధీ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించి,కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గట్ల రవీంద్ర, బొడ్డుపల్లి మహేందర్, జ్ఞానేశ్ యాదవ్,రాజు నాయక్, శివ, సైదులు, శ్రీకాంత్, మణికంఠ, జహంగీర్, శ్రీనివాస్, విప్లవ రెడ్డి, చిలుక రాజు, జగదీష్, నాగేష్, సంతోష్ జావేద్ నిర్మలారెడ్డి లక్ష్మి, రేణుక, కోటేశ్వరి, స్వరూప, మాధవి, అరుణ, రమ,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,మహిళ నాయకురాలు పాల్గొన్నారు.

## వికలాంగులకు అండగా శ్రీ రాజమాత ఫౌండేషన్ – చైర్మన్ ఉదయ్ రెడ్డి



వికలాంగులకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న ఉదయ్ కుమార్ రెడ్డి.

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(డిసెంబర్ 09) : శ్రీ రాజమాత ఫౌండషన్ వికలాంగుల అభ్యునతికి నిరంతరం కృషి చేస్తుందని చైర్మన్ ఉదయ్ కుమార్ రెడ్డి తెలిపారు. పోచారం మున్సిపాలిటీ పరిధి అన్నోజిగూడ వికలాంగుల కాలనీలోని వికలాంగులకు శనివారం దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చలికాలంలో ఇప్పటి వరకు వివిధ ప్రాంతాలలో వికలాంగులకు, వృద్ధులకు, అనాధలకు, లేప్రోసి కుటుంబాలకు దాదాపు 400 మందికి దుప్పట్లు పంపిణీ చేయడం జరిగిందని గుర్తు చేశారు. రాజమాత ఫౌండేషన్ నిత్యం ప్రజా సేవలో ఉంటుందని, ఇప్పటి వరకు ఎన్నో సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ వైస్ చైర్మన్ మనోజ్ కుమార్ రెడ్డి, సభ్యులు సంతోష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

★ కోటపల్లిలో కేక్ కట్ చేసిన మండల నాయకులు



సోనియా గాంధీ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని కోట్పల్లిలో కేక్ కట్ చేస్తున్న నాయకులు.

కోటపల్లి మేజర్ న్యూస్ (డిసెంబర్ 09):కోట్ పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నర్సింగ్ నాయక్, కోటపల్లి సర్పంచ్ నక్కల విజయలక్ష్మి, మత్స్యశాఖ మాజీ అధ్యక్షులు నక్కల బందయ్య ల ఆధ్వర్యంలో తెలంగాణ తల్లి, ఏఐసీసీ అధినేత్రి సోనియా గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భం గా కేక్ కట్ చేసి నాయకులు స్వీట్‌లు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ రాష్ట్ర నాయకులు అన్సారి, మాజీ సర్పంచ్ప జ్ఞానేశ్వర్ పటేల్, జెడ్పిటిసి అంజయ్య, ఎన్‌ఎస్‌యుఐ అధ్యక్షులు నర్సింహారెడ్డి, సీనియర్ నాయకులు జంగం సంగయ్య, లింగయ్య, వెంకట్రాంరెడ్డి, ఎన్నారం మాజీ సర్పంచ్ మందుల శ్రీని వాస్, దినేష్ కుమార్, నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకం

● ఇచ్చిన మాట తప్పదు కాంగ్రెస్ పార్టీ
● టిపిసిసి ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్



బస్సును ప్రారంభిస్తున్న వజ్రేష్ యాదవ్

మేడ్చల్ మేజర్ న్యూస్ (డిసెంబర్ 09): కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట తప్పదని, ప్రభుత్వం వచ్చిన రెండో రోజే రెండు గ్యారంటీ లను ప్రాంభించందని టిపిసిసి ఉపాధ్యక్షుడు,మేడ్చల్ నియోజక వర్గ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు.శనివారంకాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీ పథకాలలో భాగంగా ఆరోగ్యశ్రీ పథకంలో రూ. 10 లక్షలకు పెంచుతూ, ప్రభుత్వం మహిళల కు ఉచిత బస్సు ప్రయాణ పథకాన్ని ప్రారంభించగా మేడ్చల్ నియోజక వర్గంలో మేడ్చల్ బస్ డిపో,తూముకుంట బస్ స్టాండ్ వద్ద టిపిసిసి ఉపాధ్యక్షుడు,మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ ఆధ్వర్యంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు నక్కా ప్రభాకర్ గౌడ్, స్థానిక నేతలు జండా ఊపి ఉచిత బస్సు ప్రయాణ పథకం ను ప్రారంభించి,మహిళా ప్రయాణికుల తో కలిసి నాయకులు హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు.వారితో పాటు బస్సులో ప్రయాణించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, సోనియా గాంధీ జన్మది నం సందర్భంగా స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు నిర్వహించారు. అనంతరం వారితో పాటు బస్సు లో ప్రయాణించారు.ఈ సందర్భంగా వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ మాట ఇస్తే తప్పదని, ఇచ్చిన 6 గ్యారంటీ పథకాలు100 రోజులలో అమలు చేస్తామని చెప్పి కేవలం రెండు రోజుల్లోనే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించడం కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధికి నిదర్శనమని వారు పేర్కొన్నారు. అదేవిధంగా ఆరోగ్యశ్రీ పథకం కింద పేదలకు 10 లక్షల రూపాయలు పెంచుతూ.. అన్ని ఆసుపత్రులకు ఆదేశాలు జారీ చేయడం మధ్యతరగతి కుటుంబాలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. మిగిలిన గార్యంటీ పథకాలను కూడా రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తుందన్నారు.ఈ కార్యక్రమం లో మేడ్చల్ నియోజకవర్గం ఏ, బి బ్లాక్ అధ్యక్షులు, మండల్ మున్సిపల్, కార్పొరేషన్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, వైస్ ఎంపీపీ,సర్పంచులు, కౌన్సిలర్లు, కార్పొరేటర్లు, కంటెస్టెడ్ కౌన్సిలర్లు కార్పొరేటర్లు, మాజీ ప్రజా ప్రతినిధులు, యూత్ కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్, ఎస్సి సెల్, బీసీ సెల్, మైనారిటీ సెల్, సేవ దళ్,ఎస్టీ సెల్, ఎన్ఎస్యూఐ, నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



మహిళలకు స్వీట్లు తినిపిస్తున్న దృశ్యం.

# ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు కేక్ కట్ చేసి టపాసులు పేల్చి సంబరాలు జరుపుకున్న కాంగ్రెస్ నేతలు



జన్మదిన వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

దోమ, మేజర్ న్యూస్ (డిసెంబర్ 09): కాంగ్రెస్ అగ్రనాయకురాలు సోనియా గాంధీ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ నేతలు శనివారం ఘనంగా నిర్వహించారు. దోమ మండల పరిధిలోని బొంపల్లి గ్రామంలో గ్రామానికి చెందిన కాంగ్రెస్ నేతలు సోనియాగాంధీ జన్మదిన వేడుకల సందర్భంగా కేక్ కట్ చేసి టాపాసులు పెల్చి సంబురాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన ఆమె నిండు నూరేళ్లు, ఆయురారోగ్యాలతో జీవించాలని ప్రార్థించారు. రాష్ట్రంలో సోనియాగాంధీ, రాహుల్గాంధీ, ప్రయాంకగాంధీ, మల్లికార్జున్ ఖర్గే నేతృత్వంతో పాటు రేవంత్రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తెచ్చామని, ప్రజలకు మెరుగైన పాలనను అందిస్తూ, కాంగ్రెస్ పార్టీ తీసుకువచ్చిన ఆరుగ్యారేంటిలను ప్రజలందరికి అందేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గందెరాములు, వార్డు సభ్యులు బోయిని చంద్రశేఖర్. కోళ్ల నర్సింహులు, కాంగ్రెస్ నేతలు గుడిసె రాములు, బషీర్, చాకలి భాస్కర్, కుర్వరమేశ్, ప్రభాకర్, మహేశ్, హైమద్. భీమయ్య. శ్రీనివాస్, బుగ్గయ్య. యాదయ్య, ముబెర్, ఫైమోద్దీన్, మడుగు నవీన్, పాల్గొన్నారు.

# ఘట్‌కేసర్‌లో సోనియాగాంధీ జన్మదిన వేడుకలు

● మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు మామిండ్ల ముత్యాలు యాదవ్ ఆధ్వర్యంలో కేక్ కత్తిరింపు, రోగులకు పండ్లు, బ్రెడ్ ప్యాకెట్ల పంపిణీ ● మాజీ సర్పంచ్ అబ్బసాని, రాష్ట్ర నాయకురాలు సగ్గు అనిత తదితరులు హాజరు



అంబేద్కర్ కూడలిలో కేక్‌కట్ చేస్తున్న దృశ్యం



ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులక పండ్లు, బ్రెడ్‌ప్యాకెట్లను పంపిణీ చేస్తున్న దృశ్యం

ఘట్‌కేసర్, మేజర్‌న్యూస్(డిసెంబర్, 09): కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీ జన్మదిన వేడుకలను ఘట్‌కేసర్ పట్టణంలో శనివారం ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ చౌరస్తాలో ఘట్‌కేసర్ మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు మామిండ్ల ముత్యాలు యాదవ్ అధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి మాజీ సర్పంచ్ అబ్బసాని యాదగిరి యాదవ్, కాంగ్రెస్ రాష్ట్ర నాయకురాలు సగ్గు అనిత తదితరులు హాజరు కాగా అక్కడ ఏర్పాటు చేసిన సోనియా గాంధీ చిత్రపటం ముందు మున్సిపల్ అధ్యక్షులు మామిండ్ల ముత్యాలు యాదవ్‌తో కలిసి వారు కేక్‌కట్ చేశారు. అనంతరం ఘట్‌కేసర్‌లోని ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. రాష్ట్ర ప్రజలకు మంచిరోజులు వచ్చాయని కాంగ్రెస్ నాయకులు ఈ సందర్భంగా అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్‌లు కె.మల్లేష్, కె.రవీందర్, నాయకులు కందకట్ల మాధవరెడ్డి, భానుప్రకాష్, ముల్లి అంజనేయులు యాదవ్, బొక్క ప్రభాకర్‌రెడ్డి, మచ్చేందర్‌రెడ్డి, నాగరాజు, బర్ల రాధాకృష్ణ, ఎం.ఏ.ఖయ్యుం, గడ్డం మహేష్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ జగన్ జగన్మోహన్ ముదిరాజ్‌కు కృతజ్ఞతలు

★దోమ మండల్ అధ్యక్షులు ఐనాపూర్ మేకల గోవర్ధన్



దోమ, మేజర్ న్యూస్ (డిసెంబర్ 09): ముదిరాజ్ ముద్దుబిడ్డ దివంగత మైలారం వెంకట రాములు సుపుత్రుడు డాక్టర్ జగన్ జగన్మోహన్ ముదిరాజ్ ఒక ప్రొఫెసర్ స్థాయి నుంచి షాదన్ మెడికల్ కాలేజీ డీన్‌గా ప్రదోన్నతి పొందాడు. ఈ సందర్భంగా దోమ మండల బిసి అధ్యక్షుడు గోవర్ధన్ శుభాభినందనలు తెలిపారు. ఇంకా ఉన్నత స్థాయికి ఎదగాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఘట్‌కేసర్‌లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని

ప్రారంభించిన హైకోర్టు న్యాయవాది బచ్చు మమతప్రమోద్



ఘట్‌కేసర్, మేజర్‌న్యూస్(డిసెంబర్, 09):
ఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్ ఆరు గ్యారంటీ హామీలలోని ఒకటైన మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యాన్ని శనివారం మధ్యాహ్నాం రాష్ట్ర వ్యాప్త ప్రారంభంలో భాగంగా ఘట్‌కేసర్‌లోని బస్సు ప్రయాణ ప్రాంగణంలో హైకోర్డు న్యాయవాది బచ్చు మమత ప్రమోద్ చేతుల మీదుగా రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో చెంగిచర్ల డిపో అసిస్టెంట్ మేనేజర్ ఆనంద్‌రావు, మాజీ సర్పంచ్ అబ్బసాని యాదగిరి యాదవ్, రాష్ట్ర నాయకురాలు సగ్గు అనిత, మున్సిపల్ కౌన్సిలర్‌లు కె.మల్లేష్, కె.రవీందర్, నాయకులు కందకట్ల మాధవరెడ్డి, భానుప్రకాష్, ముల్లి అంజనేయులు యాదవ్, బొక్క ప్రభాకర్‌రెడ్డి, బర్ల రాధాకృష్ణ, ఎం.ఏ.ఖయ్యుం, గడ్డం మహేష్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సోనియాగాంధీ జన్మదిన వేడుకలు



సోనియాగాంధీ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

కొడంగల్ రూరల్, మేజర్ న్యూస్, (డిసెంబరు 9): ఏఐసీసీ అధినేత్రి సోనియా గాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. శనివారం కొడంగల్‌లో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి నివాసంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నందారం ప్రశాంత్, ప్రచార కార్యదర్శి ఎస్.సోమశేఖర్, పట్టణ అధ్యక్షుడు నయీమ్, పట్టణ వర్కింగ్ ప్రసిడెంట్ దాము, పట్టణ కార్యదర్శి దాము, రమేశ్, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు తార్యానాయక్, మైనారిటీ సెల్ మండల అధ్యక్షుడు ఆసిఫ్‌ఖాన్, సర్పంచ్ శంకర్‌నాయక్, కృష్ణంరాజు, హమీద్, ఎస్ఎం.గౌసన్, సిరాజుద్దీన్, అశ్వాఫ్, ఓంప్రకాశ్, వెంకటేశ్, వాహేద్, భీమారాజ్, సాయి, అంజి తదితరులు పాల్గొన్నారు. అనంతరం యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యం.కృష్ణంరాజు ఆధ్వర్యంలో కొడంగల్ ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజలు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి తీసుకొచ్చి తెలంగాణ ఇచ్చిన సోనియాగాంధీ రుణం తీర్చుకున్నారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందని, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కాంగ్రెస్ తోనే సాధ్యపడుతుందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



కొడంగల్ ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

# ప్రధాని మోడీ నాయకత్వాన్ని బలపర్చాలి

-స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక సర్పంచ్, ఎంపీటీసీలు గెలవాలి -మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి

-రాజకీయాల్లో గెలుపోటములు సహజం -మాజీ ఎమ్మెల్యే కె.ఎస్ రత్నం





చేవెళ్ల, మేజర్‌న్యూస్(డిసెంబర్ 9) ః ప్రధాని మోడీ నాయకత్వాన్ని బలపర్చి రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీని గెలిపించాలని మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి అన్నారు. శనివారం చేవెళ్ల మండల కేంద్రంలోని కేజీఆర్ గార్డెన్‌లో నియోజకవర్గస్థాయి బీజేపీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కొండా విశ్వేశ్వర్‌రెడ్డి హాజరై ప్రసంగిస్తూ..... రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీదే అధికారమని, దేశవ్యాప్తంగా 300 సీట్లు గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ఓటమి చెందినంత మాత్రాన వెనుకాడుగు వేయాదని, రాజకీయాల్లో గెలుపుఓటములు సహాజమని తెలిపారు. ప్రతి మండల కేంద్రంలో పెద్ద ఎత్తులో బీజేపీ జెండా ఉండాలని, ప్రతి గ్రామంలో బీజేపీ గుర్తు ఉండాలని తెలిపారు. విద్య, వైద్యం అమలు తీరును పరిశీలించేందుకు చేవెళ్ల పార్లమెంట్‌పరిధిలోని ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలను తన సొంత నిధులతో గోవా తీసుకెళ్తానని తెలిపారు. గోవా రాష్ట్రంలో ఏదైన గ్రామాని ఎంపిక చేసుకుని ఆ ప్రాంతా అభివృద్ధిని చూడడానికి ఈ టూర్ ఉంటుందన్నారు. గోవా ప్రజలు బీజేపీ, మోడీ నాయకత్వాన్ని కోరుకుంటున్నారన్నారు. బీఆర్‌ఎస్ రాష్ట్రంలో ఎక్కువ రోజులు ఉండదని, రానున్న రోజుల్లో బీజేపీ, కాంగ్రెస్ మధ్యే పోటీ ఉంటుందన్నారు. కాళేశ్వరంలో లక్ష కోట్ల అవినీతి అనుకుంటే విద్యుత్ శాఖలో సైతం లక్ష కోట్ల అవినీతి జరిగిందన్నారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ బలహీన పడుతుందని తెలిపారు. తెలంగాణలో బీజేపీ కీలకపాత్ర పోషిస్తుందన్నారు.

రాజకీయాల్లో గెలుపోటములు సహాజం ః మాజీ ఎమ్మెల్యే కె.ఎస్ రత్నం

రాజకీయాల్లో గెలుపోటములు సహజమని,తాను ఓడిన బాధపడడం లేదని మాజీ ఎమ్మెల్యే కె.ఎస్ రత్నం అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో కొంత మంది ప్రచారం చేసినట్లు నటించారని తెలిపారు. తనకు వచ్చిన ఓట్లు నా వ్యక్తిగతంగా వచ్చిన ఓట్లేనని, ఇండిపెండెంట్‌గా నిలబడ్డ ఓట్లు పడుతాయని తెలిపారు. బీజేపీ పార్టీని వీడే ప్రసక్తే లేదన్నారు.బీజేపీ కండువాతోనే చనిపోతానని తెలిపారు. బూత్‌స్థాయిలో కార్యకర్తలు తక్కువగా కనిపించారని, ఆయా గ్రామాల్లో పార్టీ బలోపేతం లేదని, కిందిస్థాయిలో పార్టీ బలహీనంగా ఉందని చెప్పారు. ఈ ఎన్నికల్లో ఓటమి చెందామని నిరుత్సాహ పడకుండా స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచులు, ఎంపీటీసీల స్థానాలను అధికంగా సాధించుకోవాలని తెలిపారు. పటిష్టమైన నాయకత్వం ఉంటే ఎన్నికల్లో విజయం సాధిస్తామన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి గ్రామంలో బీజేపీ పోటీ చేయాలన్నారు. ఎన్నికలో డబ్బు ప్రభావం ఉండదని, సేవ ప్రభావం ఉంటుందన్నారు. మోడీ నాయకత్వంలో అమలవుతున్న పథకాలు ప్రతి గ్రామంలో వివరించాలని సూచించారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర నాయకులు విఠల్, జిల్లా అధ్యక్షులు బోక్క నర్సింహ్మారెడ్డి, నాయకులు కంజర్ల ప్రకాష్, ప్రతాప్‌రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి అత్తెల్లి అనంత్‌రెడ్డి, ఆయా గ్రామాల బూత్‌స్థాయి నాయకులు తదితరులు ఉన్నారు.

# అన్ని వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం



ఆమనగల్లు, మేజర్ న్యూస్ డిసెంబర్ 9 : అన్ని వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వం ముందున్న లక్ష్యం అని మహిళా సాధికారత దిశగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యం లోని తెలంగాణ ప్రభుత్వం ముందడుగు వేస్తుందని టీపీసీసీ సభ్యులు ఆయిళ్ల శ్రీనివాస్ గౌడ్, డిసిసి ఉపాధ్యక్షుడు గూడూరు శ్రీనివాస్ రెడ్డిలు అన్నారు. శనివారం ఆమనగల్లు మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రత్యేక తెలంగాణ రాష్ట్రా కల సాకారం చేసిన మన తెలంగాణ అమ్మ సోనియా గాంధీ పుట్టినరోజు వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. అనంతరం సోనియాగాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేసి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోనియా గాంధీ జన్మదినం రోజున తెలంగాణ రాష్ట్రంలో ఆరు గ్యారంటిలలో భాగంగా ఆర్టీసీ బస్సులో మహిళలకు ఉచిత ప్రయాణం, రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా పేదలకు ఉచితంగా రూ.10 లక్షల వైద్య సౌకర్య పథకాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించడం జరిగిందన్నారు. దశాబ్దాల తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేరుస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రజల భవిష్యత్ కోసం కాంగ్రెస్ పార్టీ భవిష్యత్తుని పణంగా పెట్టిన గొప్ప వ్యక్తి అని, అణువణువునా

## ఆమనగల్లులో సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

భారతీయతను నింపుకొని ఈ దేశ శ్రేయస్సు కోసం మీరు చేసిన త్యాగాలు, కృాఎషి అద్భుతం అని అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చి సోనియా గాంధీ తెలంగాణ ప్రజల గుండెల్లో నిలిచిందని, అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టి తెలంగాణ ప్రజలు ఆమె రుణం తీర్చుకున్నారని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ గెలుపుతో ప్రజలంతా సంతోషంగా ఉన్నారని, రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం వచ్చిందని ప్రజామోద్యమైన జనరంజక పాలన కొనసాగుతుందన్నారు. అవినీతి అక్రమాలకు తావులేకుండా ప్రజల సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ అహర్నిశలు కృాఎషి చేస్తుందన్నారు.ఆరు గ్యారెంటీ హామీలలో సోనియా గాంధీ గారి పుట్టిన రోజు నుంచే ప్రారంభించడం సంతోషకరమన్నారు. ప్రజల దీవెనలతో తల్లి సోనియమ్మ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించి, తన నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చిన రేవంత్ రెడ్డికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆమనగల్ ఎంపీపీ అనిత విజయ్, డిసిసి ఉపాధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి, కొండల్ రెడ్డి, యాట నరసింహ, జగన్, కృాఎష్ణ నాయక్, శ్రీనివాస్ రెడ్డి, అలీం, శ్రీకాంత్, గాజుల శ్రీను, వాటర్ బాబా, మండ్లీ రాములు, రంజ్యా, నరేష్, రహీం, మైసయ్య, కుమార్, రాఘవేందర్, నాజర్, వస్పుల మావయ్య, వస్పుల శ్రీశైలం, ఫరీద్, డిసిసి ప్రధాన కార్యదర్శి బీక్యా నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నరసింహ, సింగిల్ విండో డైరెక్టర్ చేగురి వెంకటేష్, కోఆప్షన్ సభ్యులు జాంగిర్ బాబా, సేవాలాల్ మండల అధ్యక్షులు లక్ష్మయ్య, టౌన్ వర్కింగ్ అధ్యక్షుడు రాంచందర్ నాయక్, నాయకులు మల్లయ్య, మల్లేష్, సత్యం యాదవ్, వేణు పంతులు, భాస్కర్ రెడ్డి, మహేష్, శ్రీను, అశోక్, షాబుద్దీన్, టౌన్ అధ్యక్ష రామకృాఎష్ణ, తులసిరామ్ రమ తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధాశ్రమంలో నిత్యావసర సరుకులు పంపిణీ..

మణికొండ, మేజర్ న్యూస్ (డిసెంబర్ 09)ః

కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియాగాంధీ జన్మదినోత్సవం పురస్కరించుకొని మణికొండ మున్సిపల్‌లోని హుడా కాలనీ ఉన్నటువంటి ఎస్ఆర్ఆర్ వృద్ధాశ్రమంలో నిత్యవసర సరుకులను మున్సిపల్ చైర్మన్ కస్తూరి నరేందర్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోనియాగాంధీ ఆయూర్ ఆరోగ్యాలతో జీవించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు లక్ష్మీనారాయణ, జితేందర్, కిరణ్‌కుమార్, ముత్యాలు, అహ్మద్‌షాఖాన్, కస్తూరిసతీష్, మహేష్‌రెడ్డి, ప్రవీణ్‌కుమార్, పృధ్విరాజ్, ఇందిరరెడ్డి, ప్రభావతి, సావిత్రి, ఇమ్రాన్, పవన్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు



మహేశ్వరం,మేజర్‌న్యూస్(డిసెంబరు 9): తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియా గాంధీ జన్మదిన సందర్భంగా శనివారం యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించారు. మండలంలోని దుబ్బచర్ల గవర్నమెంట్ ఆసుపత్రులలో పేషెంట్లకు పండ్లు ,బ్రెడ్ ప్యాకెట్లు బిస్కెట్స్ పంపిణి చేశారు.అలాగే మహాలక్ష్మి పథకం ద్వారా ఉచిత బస్సు సౌకర్యం కల్పించడం మహిళలకు విద్యార్థులకు చాలా ఉపయోగకరంగా ఉంటుందని మహిళలు ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాజు గొల్లూరి, కాంగ్రెస్ కిసాన్ సెల్ మండల అధ్యక్షులు ఇమ్మడి ప్రవీణ్ పటేల్, యూత్ కాంగ్రెస్ నాయకులు షరీఫ్, సుధాకర్,రమేష్ ,రాఘువేందర్, జగదీష్, రఘుపతి,ఏర్పుల గణేష్,శివ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాల్ రెడ్డి , సుధాకర్ తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ పాలనలోనే మహిళలకు సముచిత స్థానం





ఆమనగల్లు మేజర్ న్యూస్ డిసెంబర్ 09 కాంగ్రెస్ పాలనలోనే మహిళలకు గౌరవం, సముచిత స్థానం దక్కుతుందని నాయకులు చెప్పారు .శనివారం ఆమనగల్లు పట్టణంలో కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో భాగంగా మహాలక్ష్మి పథకం కింద మహిళలకు బస్సులలో ఉచిత ప్రయాణ కార్యక్రమాన్ని ఎంపీపీ అనిత, నాయకులు ప్రారంభించారు .అనంతరం మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన తొలి రోజే హామీల అమల్లో భాగంగా తొలి హామీని అమలు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందని వారు కొనియాడారు. అదే సమయంలో ఆరోగ్యశ్రీ పథకం స్థాయి 10 లక్షలకు పెంచుతూ ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేసినట్లు వారు పేర్కొన్నారు. కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలతోనే రాష్ట్రంలోని అన్ని వర్గాల అభివృాఎద్ధి, సంక్షేమం సాధ్యమవుతుందని తెలిపారు. ఇచ్చిన హామీలను అమలు చేసి ప్రజాబిష్టం మేరకు పాలన అందించే ఏకైక ప్రభుత్వంగా కాంగ్రెస్ నిలుస్తుందని వారు చెప్పారు. ప్రజా ప్రభుత్వానికి ప్రజలు అండగా నిలవాలని వారు కోరారు .కార్యక్రమంలో నాయకులు లక్ష్మీ కృాఎష్ణ నాయక్ జగన్ మానయ్య విజయ్ శ్రీకాంత్ ఖాదర్ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి : ఛైర్మన్ కాంటేకార్ మధుమోహన్



మహేశ్వరం,మేజర్‌న్యూస్(డిసెంబరు 9): తుక్కుగూడ మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేస్తామని ఛైర్మన్ కాంటేకార్ మధుమోహన్ అన్నారు. శనివారం మున్సిపాలిటీలోని రావిరాలలో 3లక్షల వ్యయంతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు ప్రారంభించారు.

# సోనియా వల్లే తెలంగాణ సాఫల్యం - సోనియాకు రుణపడి ఉంటాం

## రాజేంద్రనగర్‌లో సోనియా గాంధీ జన్మదిన వేడుకలుకస్తూరి నరేందర్ ముదిరాజ్ , కోరని బాల్ రాజ్







రాజేంద్రనగర్, మేజర్ న్యూస్ ( డిసెంబర్ 09):ఏఐసీసీ అధినేత్రి సోనియా గాంధీ వల్లే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు వాస్తవ రూపం దాల్చిందని మణికొండ మున్సిపల్ చైర్మన్ కస్తూరి నరేందర్ ముదిరాజ్ అన్నారు.శనివారంమైలార్ దేవులపల్లి డివిజన్ ఆరాంఘర్ బాబు జగ్జీవన్ రావ్ చౌరస్తాలో సోనియాగాంధీ 77వ జన్మదిన వేడుకలను రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కోరని బాల్ రాజ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా నిర్వహించారు.కస్తూరి నరేందర్ ముదిరాజ్ ముఖ్య అతిథిగా హాజరై కార్యకర్తలు,నేతల సమక్షంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.అంతకుముందు సోనియాగాంధీ జన్మదిన వేడుకల సందర్భంగా రాజేంద్రనగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రక్తదాన శిబిరం నిర్వహించారు.అనంతరం కస్తూరి నరేందర్ ముదిరాజ్ , కోరని బాల్ రాజ్ మాట్లాడుతూ...తెలంగాణ ఇచ్చిన సోనియాకు ఇక్కడి ప్రజలంతా రుణపడి ఉన్నారని,వారి పట్ల మనం కృతజ్ఞతగా ఉండాలని చెప్పారు.సీమాంధ్రలో కాంగ్రెస్ పార్టీకి తీరని నష్టం కలుగుతుందని తెలిసినా తెలంగాణ ప్రజల చిరకాల వాంఛను నెరవేర్చేందుకు సోనియాగాంధీ ప్రత్యేక రాష్ట్రాన్ని ప్రకటించి ఆమె తెలంగాణ ప్రజలకు దేవతగా మారారన్నారు.అఖిల భారత కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు సోనియాగాంధీకి తెలంగాణతో విడదీయరాని అనుబంధం ఉందన్నారు.ఇచ్చిన మాటకు కట్టుబడి కాంగ్రెస్ తెలంగాణను ఇచ్చిందన్నారు.ప్రజల అకాంక్షను నెరవేర్చడానికి ఆత్మబలిదానాలను ఆపేందుకు,కాంగ్రెస్ పార్టీకి నష్టం కలిగినప్పటికీ తెలగాణరాష్ట్రాన్ని ఇచ్చిన దేవత సోనియా అని కొనియాడారు. సోనియా గాంధీ నిర్ణయంతోనే తెలంగాణ ప్రజల ఆరు దశాబ్దాల కల నెరవేరిందని పేర్కొన్నారు.సోనియాగాంధీకి అధికార కాంక్ష లేదని తెలిపారు.తెలంగాణ రాష్ట్రాన్ని సాకారం చేసిన సోనియా గాంధీకి రుణపడి ఉంటామని తెలిపారు. తెలంగాణ ప్రజల చిరకాల వాంఛను సోనియా గాంధీ నెరవేర్చారన్నారు. తొమ్మిదేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అన్ని రకాలుగా విధ్వంసానికి గురిచేసిందని ఆరోపించారు.రాష్ట్రంలో రైతులు, విద్యార్థులు, ఉద్యమకారులు, మహిళలు, మైనారిటీలు,నిరుద్యోగులు దగాపడ్డారని చెప్పారు.తెలంగాణ ప్రజల కోసం తమ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీలు రాష్ట్ర భవిష్యత్తును మారుస్తాయన్నారు.సోనియా గాంధీ జన్మదిన సందర్భంగా ఆరు గ్యారంటీలలో రెండు గ్యారెంటీలు శనివారం ప్రారంభించడం సంతోషదగ్గ విషయమని,మిగతా గ్యారంటీలు 100 రోజులలో పూర్తి చేస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు.ప్రజా సంక్షేమం కోసం నిరంతరం కాంగ్రెస్ పార్టీ పాటుపడుతుందని తెలిపారు.అందుకు అనుగుణంగా ప్రగతి భవన్ ను ప్రజా భవన్ గా మార్చడం శుభపరిణామం అని సంతోషం వ్యక్తం చేశారు.రాబోయే రోజుల్లో సంక్షేమ పథకాలు ప్రజలకు నేరుగా అందే విధంగా కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని వివరించారు.ఈ వేడుకల్లో మైలార్ దేవులపల్లి డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎన్.ధనుంజయ, మాజీ కౌన్సిలర్ కోరని దయానంద్ (డేవిడ్ ),కోరని శ్యామ్, రాజేంద్రనగర్,సులేమాన్ నగర్,శా పురం డివిజన్ల అధ్యక్షులు బొక్క ప్రభాకర్ రెడ్డి,మొహమ్మద్ ఇస్మాయిల్,తాజుద్దీన్,బి బ్లాక్ అద్యక్షులు మహమ్మద్ కాలేజ్,కోరని రాజ్ కుమార్ నరసింహ యాదవ్,శ్రీరాములు, రాజ్ కుమార్, బొల్లా వెంకటేష్ , సుధాకర్ ,ఓంప్రకాష్ , కే.అంజమ్మ, ఝాన్సీ ఉమా రెడ్డి, నారాయణ ముదిరాజ్,జలపల్లి నరేందర్, మణికొండ మున్సిపాలిటీ అధ్యక్షులు జితేందర్,కౌన్సిలర్ లక్ష్మీనారాయణ,యువజన నాయకులు సాయి కిరణ్ రెడ్డి,మహేందర్, శ్రీనివాసరెడ్డి,రాజశేఖర్, భరత్ రెడ్డి,సాయి, రఫిక్‌సతీష్ ,శ్రీశైలం,రత్నం,అశోక్, మల్లేష్,రవీందర్ రెడ్డి,రవి ,నిరంజన్,సబితా రెడ్డి,గీత, అనుష,రాము,నిఖిల్,విజయ్ ,ఓబుల్ రెడ్డి,భరత్, నాగరాజ్,యాదయ్య,రాజిరెడ్డి ,సత్తయ్య ,శ్రీనివాస్, వెంకటేష్,జితేందర్,తాజుద్దీన్,కిరణ్,ముత్యాలు, కిషోర్,ప్రభాకర్,యాదయ్య,కరుణాకర్,రాంబాబు బబ్లు,హర్ష,రవి,భరత్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి చీఫ్ గంగా పురం కిషన్ రెడ్డినీ కలిసిన బిజెపి నాయకులు



బాలాపూర్ మేజర్ న్యూస్(డిసెంబర్ 09); భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో కేంద్ర మంత్రి రాష్ట్ర భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు గంగాపురం కిషన్ రెడ్డిని రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బొక్కా నరసింహారెడ్డి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందేలా శ్రీరాములు యాదవ్, జిల్లా నాయకులు లక్ష్మణ్ ముదిరాజ్, మహిళా మోర్చా నాయకురాలు స్మిత రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి తెలంగాణలో భారతీయ జనతా పార్టీ మరిన్ని సీట్లు సాధించుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కామారెడ్డి నియోజకవర్గంలో మాజీ సీ.ఎం కేసీఆర్, ప్రస్తుత సీ.ఎం రేవంత్ రెడ్డిని ఓడించిన భారతీయ జనతా పార్టీ ఎమ్మెల్యే కాటేపల్లి వెంకటరమణారెడ్డిని ఘనంగా సన్మానించారు.

## మాజీ సీఎం కెసిఆర్ త్వరగా కోలుకోవాలి ప్రత్యేక పూజలు

★మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ టిఆర్ఎస్ అధ్యక్షులు అర్కల కామేష్ రెడ్డి



బాలాపూర్ మేజర్ న్యూస్ (డిసెంబర్ 09); తెలంగాణ రాష్ట్ర తొలి మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు త్వరలో కోలుకోవాలని మీర్ పేట్ కార్పొరేషన్ భారత రాష్ట్ర సమితి అధ్యక్షులు అర్కల కామేష్ రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ భారత రాష్ట్ర సమితి అధ్యక్షుడు అర్కల కామేష్ రెడ్డి ఆధ్వర్యంలో ఎం.ఎం.సి లోని జిల్లెల గూడ లో ప్రసిద్ధిగాంచిన శ్రీ శ్రీ కట్ట మైసమ్మ తల్లి కి శనివారం ప్రత్యేక పూజలు చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రదాత తొలి మాజీ ముఖ్యమంత్రి ఆయన త్వరలో కోలుకొని జనజీవన స్రవంతిలోకి రావాలని ఆకాంక్షించారు. జిల్లెల్లగూడ లోని ప్రసిద్ధిగాంచిన కట్ట మైసమ్మ దేవాలయంలో పూజలు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ ఫ్లోర్ లీడర్ అర్కల భూపాల్ రెడ్డి, మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ దుర్గా దీప్ లాల్ చౌహాన్, కార్పొరేటర్లు గౌరీ శంకర్, బైగళ్ల బాలమణి, కంటెస్టెంట్ కార్పొరేటర్లు పోరెడ్డి ప్రభాకర్ రెడ్డి, దయానంద్ ముదిరాజ్, గోపి యాదవ్, హతిరామ్, నాయక్ యాదగిరి రెడ్డి, బాలరాజు, వెంకటేష్ పెద్ద ఎత్తున టిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు అర్కల కామేష్ రెడ్డి తెలిపారు.

# వైభవంగా అయ్యప్ప మహా పడిపూజ

## అయ్యప్ప ఆశీస్సులతో అందరూ బాగుండాలి : పెండ్యాల సాయి మాలిక్





రాజేంద్రనగర్, మేజర్ న్యూస్ ( డిసెంబర్ 09):రాజేంద్రనగర్ సర్కిల్ బుద్వేల్ వీరఆంజనేయ దేవాలయంలో శనివారం అయ్యప్ప మహా పడిపూజా మహోత్సవం అంగరంగ వైభవంగానిర్వహించారు.ఎం.రాము గురుస్వామి ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు.పద్దెనిమిది మెట్లతో అయ్యప్ప స్వామి మండపాన్ని పూలమాలలతో సర్వ సుందరంగా అలంకరించారు.అయ్యప్ప,గణపతి, కుమారస్వామి విగ్రహలను ప్రతిష్టించి పూజలు చేశారు. స్వాములు శరణు ఘోషల మధ్య భజనలు,కీర్తనలు పాడుతూ ప్రత్యేక పడిపూజ చేశారు.స్వామియే శరణం అయ్యప్ప..శరణంశరణం అయ్యప్ప..స్వామి శరణం అయ్యప్ప అంటూ అయ్యప్ప స్వామి నామస్మరణతో బుద్వేల్ మార్మోగింది.ఈ మహపడిపూజ మహోత్స వానికి పెద్దఎత్తున అయ్యప్ప స్వాములు, భక్తులు పాల్గొని అయ్యప్ప నామస్మరణం, భజన పాటలు,భక్తి గీతాలను ఆలపించారు.అనంతరం అన్నదానం చేశారు. అయ్యప్ప ఆశీస్సులతో అందరూ బాగుండాలి :అయ్యప్ప స్వామిని దర్శించుకున్న శ్రీనివాస సేవా సమితి చైర్మన్ పెండ్యాల సాయి మాలిక్ ని భక్తి కమిటీ సభ్యులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పెండ్యాల సాయి మాలిక్ మాట్లాడుతూ...అయ్యప్ప స్వామి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ శాంతులతో వర్ధిల్లాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆదిత్య,రాజు, వినోద్, శ్రీను, ధనరాజ్, మోహన్,రవితేజ, రవికిరణ్, సాయి కిరణ్, వెంకట్,అయ్యప స్వాములు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి..

## మహిళలకు ఉచిత బస్సులను ప్రారంభించిన పి.భార్గవి







రాజేంద్రనగర్, మేజర్ న్యూస్ ( డిసెంబర్ 09):ప్రభుత్వం అందించే వివిధ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని షాబాద్ ప్రభుత్వం రెసిడెన్షియల్ హైస్కూల్ హెడ్ ??మిస్ట్రెస్ పి.భార్గవి అన్నారు.మహాలక్ష్మి ఉచిత ప్రయాణ పథకంశనివారం అరంఘర్ లో హైదరాబాద్ -1 డిపో బృందం ఆధ్వర్యంలో ఉచిత బస్సు ప్రయాణాన్ని భార్గవి జెండా ఊపి ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పి.భార్గవి పాల్గొని ప్రసంగించారు. అంతకుముందు మహాలక్ష్మి, చేయూత పథకాలకు సంబంధించిన పోస్టర్లను పి.భార్గవి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...మహాలక్ష్మి పథకం క్రింద మహిళలకు ఉచిత బస్సుప్రయాణం కల్పించాలని ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు.రాష్ట్రంలో ఎక్కడి నుంచి ఎక్కడి వరకైనా మహిళలు,ట్రాన్స్ జెండర్ లు ఆర్టిసీలోని పల్లె వెలుగు,ఎక్స్ ప్రెస్ బస్సులలో ఉచితంగా ప్రయాణించవచ్చన్నారు.మహిళలు ప్రభుత్వ గుర్తింపు కార్డులను చూపించి ఉచిత ప్రయాణం చేయవచ్చని అన్నారు.ఆరు గ్యారంటీలలో రెండు గ్యారంటీలను అమలు చేసే బాధ్యత ప్రభుత్వం తీసుకుందన్నారు.ప్రభుత్వం రెండు కొత్త పథకాలను ప్రజల కోసం ప్రారంభించడం సంతోషకరమని అన్నారు. చేయూత పథకం క్రింద రాజీవ్ ఆరోగ్య శ్రీ గరిష్ట పరిమితిని 5 లక్షల నుంచి 10 లక్షల రూపాయలకు పెంచారని తెలిపారు.రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం క్రింద 1600 రకాల రోగాలకు 1300 ఎంపానల్మెంట్ ఉన్న ఆస్పత్రులలో చికిత్స అందీయడం జరుగుతుందని వివరించారు.ఆరోగ్యశ్రీ ద్వారా రూ. 10లక్షల వరకు ప్రజలకు ఉచిత వైద్యం అందుతుందన్నారు.